17వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
అనంతపురం జిల్లా | శ్రీ సత్యసాయి జిల్లా
సోమవారం | 01 జనవరి 2024 | పేజీలు 09

## పెన్నహోబిలంలో నిరుపయోగంగా
# బయో టాయిలెట్స్

**దేవుడి కాసులు బూడిదలో పోసిన పన్నీరులా వృధా చేశారని భక్తుల విమర్శ**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిలంలో గత రెండేళ్ల క్రితం ఏర్పాటుచేసిన బయో టాయిలెట్లు నిరుపయోగంగా దర్శనమిస్తున్నాయి. మహిళా భక్తుల మౌలిక సదుపాయాల పేరుతో రూ లక్షల్లో ఆలయ నిధులు వెచ్చించి రెండుచోట్ల ఏర్పాటుచేసిన బయో టాయిలెట్లు ఉత్సవ విగ్రహాలను తలపిస్తున్నాయి. దేవుని కాసులు బూడిదలో పోసిన పన్నీరు అన్నచందంగా కానుకల రూపంలో స్వామికి భక్తులు సమర్పించిన ఆలయ ఆదాయాన్ని దేవాదాయ శాఖ అధికారులు దుర్వినియోగం చేశారన్న విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. రెండేళ్ల క్రితం ఉరవకొండ నుంచి ఆలయం మీదుగా అనంతపురం వైపు వెళ్లే రహదారిలో ప్రత్యేకంగా మహిళా భక్తుల సౌకర్యార్థం దేవదాయ శాఖ అధికారులు

మిగతా 04 ▸▸

## ముదిగుబ్బలో ముదిరిన ఫ్లెక్సీల రగడ

- బాహాబాహీ తలపడిన ఇరువర్గాలు
- పోలీసుల రంగప్రవేశంతో సద్దుమణిగిన వివాదం
- మున్ముందు ఎటు దారితీస్తుందో నన్న ఆందోళనలో అభిమానులు



# పరిటాల వర్సెస్ గోనుగుంట్ల



**ధర్మవరం నియోజకవర్గంలో మళ్లీ పరిటాల వర్సెస్ గోనుగుంట్ల వర్గాల మధ్య వివాదం ముదిరి పాకాన పడే పరిస్థితికి దారితీ స్తోంది. గతంలో ఈ రెండు వర్గాల మధ్య ఒకరికొకరు దాడులు చేసుకొని కేసుల వరకు వెళ్లిన సంగతిని ఇప్పుడిప్పుడే మరిచిపోతున్న తరుణం లో మళ్లీ ఫ్లెక్సీ ల రూపంలో ఇరువర్గాల మధ్య రగడకు దారితీసింది. వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇప్పటి వరకు ఈ రెండు వర్గాల మధ్య విమర్శల వరకు పరిమితం కాగా ప్రస్తుతం బాహబాహి తలపడే స్థాయికి చేరుకోవడంతో గతాన్ని మళ్లీ గుర్తు చేసుకునే పరిస్థితి ధర్మవరం నియోజకవర్గంలో ఏర్పడుతోంది.**



**ధర్మవరం మేజర్ న్యూస్ :**

అందుకు ప్రధాన కారణం గొనుగుంట్ల సూర్య నారాయణ అభిమానులు ముదిగుబ్బలో సీనియర్ ఎన్టీఆర్, చంద్రబాబు నాయుడు లోకేష్ బాలకృష్ణ, గోనుగుంట్ల సూర్య నారాయణతో కూడిన ఫ్లెక్సీలను ఏర్పాటు చేయడమే.

**వివాదం ఎలా మొదలైందంటే....**

మండలకేంద్రమైన ముదుగుబ్బలో గోనుగుంట్ల సూర్యనారాయణ అభిమానులు నూతన సంవత్సర శుభాకాంక్షలతో కూడిన ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. ఎన్టీఆర్ చంద్రబాబు నాయుడు లోకేష్ బాలకృష్ణ ఫోటోలు తో పాటు గోనుగుంట్ల సూర్యనారాయణ ఫోటో ఉన్న ఆ ఫ్లెక్సీలను దుర్గిల్లు సురేష్ రెడ్డి ముదిగుబ్బకు చెందిన గోనుగుంట్ల బాల భాస్కర్ నాయుడు, గుంజేపల్లికిచెందిన జి నారాయణ స్వామి తమ ఫోటోలతో ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు.

మిగతా 4లో

## అనంతపురం రేంజ్ పరిధిలోని ప్రజలకు 2024 నూతన సంవత్సర శుభాకాంక్షలు

**అనంతపురం రేంజ్ డి.ఐ.జి ఆర్1ఎన్. అమ్మిరెడ్డి**

- అన్ని వర్గాల ప్రజలు ఆయురారోగ్య, సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్ష
- కొత్త ఏడాదిలో నూతన లక్ష్యాలతో ముందుకెళ్లాలని పిలుపు



**అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ :**

అనంతపురం రేంజ్ పరిధిలోని అనంతపురం, శ్రీసత్యసాయి, చిత్తూరు, తిరుపతి జిల్లాల ప్రజలకు రేంజ్ డి.ఐ.జి ఆర్ ఎన్ అమ్మిరెడ్డి 2024 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కొత్త ఏడాదిలో జిల్లాలోని రైతులు, శ్రామికులు, కర్షకులు, ఉద్యోగులు, మహిళలు, వృద్ధులు, పిల్లలు, విద్యార్థులు, తదితర అన్ని వర్గాల ప్రజలు

మిగతా 02 ▸▸







# అవినీతికే మురామేస్త్రీ ?

**లేపాక్షి రెవెన్యూలో బదిలీ కాని చిరుద్యోగి లీలలు**

04 పేజీలో

డైక్లాట్, 10-1, డిపట్టాలు ప్రభుత్వ నిబంధనలను పాటించిన వాటిని తొలగించాలన్నా, పుట్టినింటి పట్టాకు అత్తారింటి అల్లునికి ధారాదత్తం చేయటంలో చేయితిరిగిన కళాకారుడు.. అవసరాల కోసం వచ్చే మనుషులను సైతం సమస్యకు పూలు చల్లి కాసుల వర్షాన్ని కురిపించుకునే శక్తి రెవెన్యూ చక్రవర్తి లేపాక్షి రెవెన్యూ మురామేస్త్రికే దక్కుతుందని ఆ శాఖలోనే మండల అధికారులు సైతం లబోదిబోమంటున్న పరిస్థితి లేపాక్షి తహాశీల్దార్ కార్యాలయంలో చోటు చేసుకుంటున్నట్టు బహిరంగ సమాచారం.

n లేపాక్షి మేజర్ న్యూస్ -



## మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు..

### - వైఎస్సార్సీపీ ఇన్చార్జి ఆలూరు రమణారెడ్డి



బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : మండల ప్రజలకు వైయస్సార్సీపి మండల ఇన్చార్జ్ ఆలూరు రమణారెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కొత్త ఏడాదిలో ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని, ఆ వెలుగులు ఏడాదంతా ఉండాలని కోరుకున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలోని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

## ఉద్యమాన్ని ఆపే ప్రసక్తే లేదు : సిఐటియు



రాయదుర్గం టౌన్ న్యూస్ : రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ ఔట్సోర్సింగ్ కార్మికులు చేస్తున్న సమ్మె పట్ల రాష్ట్ర ప్రభుత్వం చూసి చూడనట్లుగా పట్టీ పట్టనట్లుగా వ్యవహరించ డాన్ని సిఐటియు తీవ్రంగా ఖండిస్తోందని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బి మల్లికార్జున అన్నారు. మున్సిపల్ కార్మికులు చేపట్టిన రాష్ట్ర నిరవధిక సమ్మె ఆరవ రోజులో భాగంగా ఆదివారం స్థానిక వినాయక కూడలి నుండి శిబిరం వరకు అర్ధ నగ్నంగా ప్రదర్శన చేపట్టి రాష్ట్ర ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ మున్సిపల్ ఔట్సోర్సింగ్ పారిశుద్ధ్య, ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికులు చేస్తున్న సమ్మె పట్ల అసత్య ప్రచారాలు చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు. ఇలాంటి తప్పుడు ప్రచారాలను చేయడాన్ని మానుకొని తక్షణమే మున్సిపల్ కార్మిక సమస్యలు పరిష్కరించేందుకు చొరవ చూపాలని లేనిపక్షంలో ఈ సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నాయకులు రాము తిప్పేస్వామి మల్లేష్ తిప్పేరుద్ర మైలారప్ప నరసింహులు మరియు పారిశుధ్య ఇంజనీరింగ్ కార్మికులు పాల్గొన్నారు.

## అనంతపురం రేంజ్ పరిధిలోని ప్రజలకు 2024 నూతన సంవత్సర శుభాకాంక్షలు

మొదటి పేజీ తరువాయి

ఆయు:రారోగ్య, సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు. నూతన సంవత్సరంలో కొత్త లక్ష్యాలు ఎంచుకుని అభివృద్ధిపథాన నడావాలని పిలుపునిచ్చారు. అనంతపురం, శ్రీసత్యసాయి, చిత్తూరు, తిరుపతి జిల్లాల ప్రజలు ప్రశాంతంగా జీవించేందుకు అవసరమైన చర్యలు తన పర్యవేక్షణలో... ఆయా జిల్లాల ఎస్పీల నేతృత్వంలో పోలీసు సిబ్బంది తీసుకుంటుందన్నారు. మెరుగైన సేవలు అందిస్తామన్నారు. ఇందుకు ప్రజలు కూడా పోలీసుశాఖతో సహకరించాలని కోరారు.

## రాయదుర్గం నియోజకవర్గ ప్రజలకు నూతన శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి



అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ : రాయదుర్గం నియోజకవర్గం ప్రజలకు ప్రభుత్వ విప్, శాసనసభ్యులు కాపు రామచంద్రారెడ్డి ఆదివారం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ నూతన సంవత్సరం మీకు మరియు మీ కుటుంబ సభ్యులందరికీ మంచి జరగాలనీ, మీరు కన్న కలలు నెరవేరాలనీ, మీరు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలనీ మనసారా కోరుకుంటూ అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## జంగమ సంక్షేమ సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

ఉరవకొండ, మేజర్ న్యూస్ : ఉరవకొండ మండలం జంగమ సంక్షేమ సంఘం అధ్యక్షులు గుడి బండయ్య, కార్యదర్శి కొళ్ళి బసవరాజు, ఉపాధ్యక్షులు యం రాచప్ప స్వామి, సంఘం ప్రతినిధులతో కలిసి జంగమ సంక్షేమ సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరించారు. స్థానిక మల్లేశ్వర ఆలయంలో ఆదివారం జంగమ సంక్షేమ సంఘం సమావేశాన్ని నిర్వహించారు. తొలుత ఆలయ అర్చకులు విరూపాక్షి స్వామి ఆలయంలో వెలసిన మల్లేశ్వర స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జంగమ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రచురించిన 2024నూతన క్యాలెండర్ ను అధ్యక్షులు గుడి బండయ్య సంఘం ప్రతినిధులతో కలిసి విడుదల చేశారు. యావత్తు ప్రజానీకం కొత్త ఏడాదిలో ఆయురారోగ్యాలు కలిగి, సుఖశాంతులతో జీవనం గడపాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మఠం రుషింద్ర, మఠం విజయ్ కుమార్, మఠం శ్రీకంఠం, మఠం లేపాక్షి, మఠం నాగరాజు, ధనుంజయ, మల్లికార్జున పాల్గొన్నారు.



# ఆపదవస్తే నేనున్నానంటున్న వై.వెంకట్రామిరెడ్డి

## పార్టీలకు అతీతంగా సేవ చేస్తున్నాడు



అనంతపురం, మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా గుంతకల్లు నియోజకవర్గంలో కనివిని ఎరుగని రీతిలో 2019లో రాష్ట్రంలోనే అందరికీ గుర్తుండిపోయే మెజార్టీతో గెలుపొందిన ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి నిరంతరం ప్రజల కోసం పనిచేస్తున్నాడని వెంకట్రాం రెడ్డి అభిమానులు ఎల్లారెడ్డి కుటుంబం అభిమానులు విలేకరుల సమావేశం నిర్వహించారు అభిమానులు మాట్లాడుతూ గుంతకల్లు నియోజకవర్గంలో ఏ నాయకుడు చేయలేని పని ఎమ్మెల్యే వెంకట్రామిరెడ్డి కులమతాలకు పార్టీలకతీతంగా సేవ చేసుకుంటూ ఎవరికైనా ఆపద వస్తే నేనున్నానని ముందున్నడమే గాక నియోజకవర్గంలో మహిళల కోసం అందరి కోసం ప్రత్యేకంగా యువ నాయకురాలు, మున్సిపల్ వైస్, చైర్మన్, నైరుతి రెడ్డిని కూడా మన కోసం ప్రజల కోసం రాజకీయ అరంగటం చూపించి రాణి రుద్రమదేవిలా ముందుకుంటున్నటువంటి మా నాయకురాలు నైరుతి రెడ్డి కూడా తండ్రి అడుగు బాటలో నడుచుకుంటూ ప్రజల కోసమే పని చేస్తున్నారు. ఎవరైనా ఎవరు అభిమాని అంటే కాలర్ ఎగరేసుకుని వెంకటరామిరెడ్డి అభిమానులని చెప్పడం మాకు గర్వంగా ఉండటమే గాక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అంటే నిరంతరం ప్రజల కోసం పనిచేయాలని జగన్మోహన్ రెడ్డి అడుగుజాడల్లో నడుచుకుంటున్నటువంటి ఎల్లారెడ్డి కుటుంబం గత కొద్దిరోజులు కిందట మామిడి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు మృతి చెందిన ఏ మాత్రం పార్టీకి సంబంధం లేకుండా తన వంతు సహాయంగా ఒక్కొక్క కుటుంబానికి 50వేల రూపాయలు ఇచ్చారు, రాష్ట్రంలో గతంలో ఎవరూ చేయలేని పని మా నాయకుడు ఎమ్మెల్యే వైవిఆర్ చేసి చూపించాడన్నారు ఏ పార్టీ నాయకులైన ఎవరైనా పేద విద్యార్థుల కోసం బడుగు బలహీన వర్గాల కోసం వైవిఆర్ ట్రస్ట్ స్థాపించి నిరంతరం ట్రస్టు ద్వారా లక్షల లక్షలు ప్రజలకు సేవ చేస్తున్నారు కానీ కొంతమంది టికెట్ ఇస్తారని ఆశించే సేవ చేస్తామని ఇప్పుడు ట్రస్టులు మూసేసుకొని తిరగటం వారి, విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. అంతేగాక గతంలో గుంతకల్ నియోజకవర్గంలో ఎల్లారెడ్డి కుటుంబానికి తప్ప మరెవరికి టికెట్ రాదని ముందే రాజకీయ విశ్లేషకులు మేధావులు తేల్చేశారు. కానీ కొంతమంది మాకే టికెట్ వస్తుంది అని కార్యకర్తలను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభిమానులను ఇబ్బంది పెట్టారు ఎవరు ఎన్ని ఇబ్బందులు గురిచేసిన ఎల్లారెడ్డి కుటుంబం పై జగన్మోహన్ రెడ్డి కున్న ప్రేమ చెప్పితే తీరేది కాదు ఇప్పటికైనా తెలుసుకొని మనమందరం కలిసిమెలిసి జగన్ రెడ్డిని ముఖ్యమంత్రి మరోసారి చేయాలని ఉద్దేశంతోనే ప్రతి ఒక్కరూ సైనికుల పని చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పద్మశాలి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ



అనంతపురము బ్యూరో మేజర్ న్యూస్ : అనంతపురము జిల్లా పద్మశాలి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్, నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం నగరంలో కొంతం శివ రుద్రప్ప అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథిగా జెఎన్టీయూ వీసీ ప్రొఫెసర్ జింకా రంగా జనార్ధన్ హాజరై క్యాలెండర్, డైరీలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పనిచేస్తున్న పద్మశాలి సమాజానికి చెందిన అన్ని రంగాల ఉద్యోగులకు మార్గదర్శకంగా డైరీ నిలుస్తుందని తెలిపారు. పద్మశాలీల ఐక్యతకు సంక్షేమానికి చేస్తున్న కృషిని కొనియాడారు. వివిధ ఉద్యోగాలలో రాణిస్తున్న పద్మశాలి మహిళలను ఏకం చేస్తూ మహిళా విభాగాన్ని అన్ని జిల్లాల ఏర్పాటు చేయడం జరిగినదని రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు గండబతుల సుజాత సంతోషం వ్యక్తం చేశారు. వివిధ విభాగాలలో రాణిస్తున్న పద్మశాలి ఉద్యోగులు సమన్వయ సహకారంతో పద్మశాలీ ఉద్యోగుల సంక్షేమానికి ఐక్యతకు సహకరించాలని పీఈడబ్ల్యూఏ రాష్ట్ర కోశాధికారి తాడూరు చంద్రశేఖర్ తెలియజేశారు. రాజకీయ రంగంలో రాణిస్తున్న పద్మశాలి సోదరులకు అన్ని విధాల అండదండలు అందిస్తూ రాజకీయ ఎదుగుదలకు సహకరించాలని పద్మశాలి సంక్షేమ సంఘం అనంతపురం జిల్లా అధ్యక్షులు జింక సూర్యనారాయణ కోరారు. ఈ సమావేశంలో పీఈడబ్ల్యూఏ జిల్లా కార్యదర్శి బసాపతి సురేష్, ట్రెజరర్ పొబ్బతి ప్రసాద్, జిల్లా పద్మశాలి సంక్షేమ సంఘం కార్యదర్శి పోతుల నరసింహులు, సేపూరి శ్రీరాములు, ఆలయ ధర్మకర్త భీమనపల్లి జగన్నాథ్, పొదరాల రవీంద్ర, వగ్గ రాజశేఖర్, శ్రీనివాసులుఇంజనీర్లు, డాక్టర్లు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### 2024 నూతన సంవత్సరం వేడుకల వేళ

# జిల్లా వ్యాప్తంగా పటిష్ఠ చర్యలు

- జిల్లా కేంద్రంతో పాటు అన్ని ముఖ్య పట్టణాలలో బందోబస్తు
- డ్రంకన్ డ్రైవ్ పై ప్రధాన దృష్టి... వాహనాల తనిఖీ షురూ
- ఉల్లంఘనదారులపై చట్టపరమైన చర్యలకు పూనుకున్న పోలీసులు
- జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్



అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ :

నూతన సంవత్సరం 2024 వేడుకలకు ప్రజలు సన్నద్ధమైన వేళ ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా పోలీసులు జిల్లా వ్యాప్తంగా పటిష్ట చర్యలు చేపట్టారు. అనంతపురం జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని ప్రధాన పట్టణాలలో పోలీసులు బందోబస్తు చేపట్టారు. ఆదివారం సాయంత్రం నుండే ఎస్పైలు, సి.ఐ లు పోలీసు సిబ్బందితో పాటు డీఎస్పీలు సైతం రహదారులపైకి వచ్చారు. జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పోలీసులు వారి పరిధుల్లో ఉన్న మున్సిపల్ పట్ఠణాలు, మండల కేంద్రాల్లో సైతం విజబుల్ పోలీసింగ్ నిర్వహిస్తున్నారు. అక్రమంగా కర్నాటక లిక్కర్, నాటు సారా, గుట్కా లను తరలించకుండా రహదారులపై వాహనాల తనీఖీ చేస్తున్నారు. డ్రంకన్ డ్రైవ్ పై ప్రధాన దృష్టి సారించారు. బ్రీత్ అనలైజర్ పరికరం ద్వారా పరీక్షించి మద్యం మత్తులో ఉన్న వాహనదారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నారు. అనంతపురంతో పాటు తాడిపత్రి, గుంతకల్లు, రాయదుర్గం, కళ్యాణదుర్గం, గుత్తి, పామిడి, ఉరవకొండ పట్టణాలలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు కృషి చేస్తున్నారు. విచక్షణ రహితంగా బైక్, కారు, ఇతర వాహనాలు వేగంగా నడిపి ప్రాణాలకు ముప్పు తెచ్చుకోవద్దని సూచనలు చేస్తున్నారు. జాతీయ రహదారులు, మిగితా రహదారులు, పబ్లిక్ స్థలాలలో వేడుకలు జరుపకుండా గస్తీ ముమ్మరం చేశారు. ఎలాంటి సంఘటనలు జరగకుండా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారు. రోడ్లపై యువత మద్యం సేవించడం, వీధుల్లో నడుస్తూ, బైక్స్ పై తిరుగుతూ ఇతరులను ఇబ్బంది పెట్టే విధంగా మాట్లాడడం, కామెంట్ చేయకుండా నిఘా వేశారు. గుంపులు గుంపులుగా రోడ్లపై తిరుగుతూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేసే విధంగా ప్రవర్తిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని... ద్విచ్రవాహనాల సైలెన్సర్ లు తీసేసి, విన్యాసాలు చేస్తూ అధిక శబ్దాలు చేస్తే వాహనాలు సీజ్ చేసి కేసు నమోదు చేస్తామని హెచ్చరిస్తున్నారు.

## మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

**- మాజీ జెడ్పీటీసి కాట్టప్ప గారి రామలింగారెడ్డి**



**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :** మండల ప్రజలకు తెలుగుదేశం సీనియర్ నాయకులు, మాజీ జడ్పీటిసి కాటప్ప గారి రామలింగారెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కొత్త ఏడాదిలో ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని, ఆ వెలుగులు ఏడాదంతా ఉండాలని కోరుకున్నారు. రాబోవు రోజుల్లో మంచి రోజులు వస్తాయని పేదల ప్రభుత్వం రావడానికి ఆసన్నమవుతుందని ఆయన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

## కొత్త సంవత్సరం కొత్త ప్రభుత్వం వస్తుంది

**- నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే ఆర్ జితేంద్ర గౌడ్**



**అనంతపురం, మేజర్ న్యూస్ :** గుంతకల్లు నియోజకవర్గ ప్రజలకు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు సీనియర్ నాయకులకు అధికారులకు ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలను ఆర్ జితేందర్ గౌడ్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో రాష్ట్రంలో కొత్త సంవత్సరం కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మద్దతు ముఖ్యమంత్రి కాబోతున్నాడు. గతాన్ని వదిలేసి నేటి నుండి సుఖ సంతోషంగా ఉంటూ ఎల్లవేళలా సంతోషంగా ఉండాలని ఆర్ జితేంద్ర గౌడ్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రకృతితో మమేకమై జీవిద్దాం

**- గాయకుడు లెనిన్ బాబు**



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** ప్రకృతిమమేకమై జీవనాన్ని కొనసాగిద్దామని ఎస్కే చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు గాయకుడు లెనిన్ పిలుపునిచ్చారు. కుందుర్పి మండలంలో అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఎస్కే చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మండలంలో 21గ్రామాల్లో విలువలబడి నిర్వహణ కొనసాగిస్తుంది. అందులో భాగంగా ప్రతి విలువలబడి విద్యార్థులతో ప్రతి ఆదివారం నేచర్ వర్క్ పేరుతో విద్యార్థుల్ని పచ్చని ప్రాంతాల్లో తీసుకెళ్లి యోగ, గ్రంథాలయ పుస్తకపఠనం క్రీడా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. నిత్యం, శబ్ద కాలుష్య వాతావరణం మధ్య ఉన్న పిల్లలకు నేచర్ వాక్ లో అద్భుతమైన ప్రకృతి అందాలు కనిపించడం వారి ఆనందానికి అవధులు లేకుండా పోతున్నాయి. ప్రకృతి ఒడిలో ఆనందంగా ఆడుతూ, పాడుతూ ప్రకృతి పర్యావరణాన్ని అర్థం చేసుకునేందుకు విలువలబడి పిల్లలకు ఇది ఎంతో ఉపయోగకరంగా మారుతుందని అన్ని విలువలు బడుల్లోనూ ప్రతివారం నేచర్ వాక్ కార్యక్రమాన్ని క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కోఆర్డినేటర్లు విలువలబడి ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులకు గాయాలు



**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండల కేంద్రంలోని స్థానిక వేములపాడు రోడ్డులో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులకు గాయాలయ్యాయి. స్థానికుల వివరాలు ఇలా ఉన్నాయి. సీమ వాగులపల్లికి చెందిన బాబు కొట్టాలపల్లికి చెందిన ఆది పని నిమిత్తం యాడికి వస్తుండగా వేములపాడు రోడ్లో ఎదురెదురుగా ఢీకొనడంతో ఇరువురికి గాయాలయ్యాయి. వారిని ఆర్కే ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్సలు చేయించారు. రెండు వాహనాలు దెబ్బతిన్నాయి. పోలీస్ స్టేషన్లో ఇలాంటి కేసులు నమోదు కాలేదు.

## కొత్త సంవత్సరం వేడుకలు ప్రశాంతంగా

# జరుపుకోండి

**- ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి**

**యాడికి, మేజర్ న్యూస్ :** మండల ప్రజలు కొత్త సంవత్సరాన్ని ఆనందంగా జరుపుకోవాలని ఎస్ఐ గురు ప్రసాద్ రెడ్డి ఆదివారం విలేకరుల సమావేశంలో తెలిపారు. యువకులు అతిగా మద్యం సేవించి వాహనాలు రాంగ్ డ్రైవింగ్ చేయరాదని దాని వల్ల ప్రమాదాలు జరుగుతాయని వాటిని నివారించాలంటే యువకుల తల్లిదండ్రులు వారిని అదుపులో ఉంచుకోవాలని అన్నారు. ముఖ్యంగా ఎక్కడపడితే అక్కడ నడిరోడ్డుపై మద్యం సేవించి కేకులు కట్ చేస్తూ ట్రాఫిక్ అంతరాయం కలిగించరాదని ఏదైనా ఉంటే ఇంట్లో కుటుంబ సభ్యులతో కలిసి నియర్ వేడుకలు జరుపుకోవాలని ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి తెలిపారు. ఎక్కువగా మద్యం సేవించి ద్విచక్ర వాహనాలకు సైలాన్సర్లు తొలగించి ఇష్టం వచ్చినట్లు డ్రైవింగ్ చేస్తూ ప్రాణాల మీదికి తెచ్చుకోవద్దంటూ ఎస్ఐ హితువు పలికారు.

# జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

- **2024 నూతన సంవత్సరంలో ప్రజలంతా సుఖ సంతోషాలతో వర్ధిల్లాలి**
- **జిల్లాను అభివృద్ధి బాటలో నడిపించాలి**
- **ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువచేయాలి : జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి**



**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :**

జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి జిల్లా ప్రజలకు ఆదివారం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. 2023వ సంవత్సరంలో ఎదురైన చేదు జ్ఞాపకాలను చెరిపివేసి 2024 నూతన సంవత్సరంలో ప్రజలంతా సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, ప్రతి ఒక్కరి ఆకాంక్షలు నెరవేరాలని ఆకాంక్షించారు. నూతన సంవత్సరంలో ప్రజలు అందరూ తమ తోటి వారితో సామరస్యంగా, స్నేహభావంతో మెలగాలని, ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సకల సంపదలు కలగాలని కోరుకున్నారు.

**జిల్లాను అభివృద్ధి బాటలో నడిపించాలి**

జిల్లా అధికార యంత్రాంగం 2023లో తమకు ఎదురైన సవాళ్లను అధిగమించి నూతన సంవత్సరంలో జిల్లాను అభివృద్ధి బాటలో నడిపించేందుకు తమ వంతు కృషి చేయాలన్నారు. తప్పులను సరిదిద్దడానికి, సరైన పని చేయడానికి, లక్ష్యాన్ని సాధించడానికి కొత్త సంవత్సరం మరో అవకాశాన్ని ఇస్తుందని, ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. నూతన ఏడాదిలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు మరింత చేరువచేయాలన్నారు. ఈ ఏడాది కొత్తగా వైఎస్సార్ పెన్షన్ కానుక పథకం కింద రూ.3 వేల లబ్ధిని లబ్ధిదారులకు అందించడం, వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ చేయూత పథకం, వైఎస్సార్ ఆరోగ్య సురక్ష కింద రెండవ దశ కార్యక్రమం నిర్వహణ, ఆడుదాం ఆంధ్ర, ఇతర అన్ని రకాల సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అందించేందుకు అధికారులు తమ వంతు కృషి చేయాలని సూచించారు. జిల్లా ప్రజలంతా ఉప్పొంగిన ఉత్సాహంతో కొత్త ఏడాదికి స్వాగతం పలకాలన్నారు. నూతన సంవత్సర వేడుకల్లో ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జిల్లా ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన సంవత్సరం సందర్భంగా జనవరి 1వ తేదీ సోమవారం ఉదయం 09:30 నుంచి 12:30 గంటల వరకు అనంతపురం కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో జిల్లా కలెక్టర్ అందుబాటులో ఉండనున్నారు. ఇందులో ఆయా శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## భూ సమస్యలపై న్యాయం చేయకుంటే ఉన్నతాధికారుల సమక్షంలోనే ఆత్మహత్యకు సిద్ధం

**- బాధితుడు జి విజయ్ కుమార్**



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** కళ్యాణదుర్గం పరిధిలోని ఐదు కళ్ళు గ్రామ నివాసి అయినజి విజయ్ కుమార్ తండ్రి జీ రామాంజనేయులు అనే బాధితుడు తమ కుటుంబ సమస్యలు పలు భూ పంపిణీ కార్యక్రమాలపై ఎన్ని విధాలుగా పలువురు అధికారులకు విన్నవించుకొని చివరికి జిల్లా ఉన్నత అధికారులు జిల్లా ఎస్పీ స్పందనకు మరియు జిల్లా కలెక్టర్ స్పందన కార్యక్రమంలో తమ గోడు విన్నవించుకున్నప్పటికీ తమ సమస్యలపై ఏమాత్రం పట్టించుకోకుండా పైరవీలకే ప్రాధాన్యత నిస్తూతమకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని బాధితుడు జి విజయ్ కుమార్ విలేకరులకు వెల్లడించారు. తనకు జరిగిన అన్యాయంపై స్థానిక పోలీస్ స్టేషన్లో మరియు జిల్లా ఉన్నతాధికారుల స్పందన కార్యక్రమంలో ఫిర్యాదు చేసినప్పటికీ తనకు న్యాయం జరగకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. తన కుటుంబ సభ్యులకు సంబంధించిన పలు భూ వివాదా సమస్యలపై తన కుటుంబ సభ్యులపై నిరాధారణ ఆరోపణలు చేస్తూ తన కుటుంబాన్ని ఇచ్చినంచేయడంలే కాకుండా తనకు రావాల్సిన ఆస్తిపాస్తులపైన తనకు దక్కకుండా తీవ్ర అన్యాయం చేస్తున్నారని తను ఏదో చిన్నపాటి జీవనోపాధి చేస్తూ జీవనం సాగిస్తున్నప్పటికీ తనకు ప్రాణ భయం కల్పించి తనను భయాందోళనకు గురి చేస్తున్నారని జి విజయ్ కుమార్ తెలియజేస్తూ తనకు న్యాయం చేయవలసిందిగా కోరుతున్నాడు. ఈ సందర్భంగా విలేకరుల దృష్టికి తేవడం జరిగింది.

## చికెన్ అమ్మకాలు సక్రమంగా చేసుకోండి..

**గొడవలు పడితే కేసులు నమోదు చేస్తాం**

**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండల కేంద్రంలోని గత నెల రోజులుగా ఒకరిపై ఒకరు పోటీపై చికెన్ తక్కువ ధరలకు వికలాల్ చేస్తున్నారు. ఇందుకు ఎవరైతే తక్కువ ధరలకు విక్రయాలు చేస్తున్నారో మిగతా వారు తక్కువ ధరలు అమ్ముతున్న వారిపై ఘర్షణ పడుతున్నారు. మీ మా దృష్టికి వచ్చాయంటూ ఆదివారం ఎస్ఐ గురు ప్రసాద్ రెడ్డి చికెన్ వికలాయిదారులను పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఎలాంటి విగ్రహాలు జరిగిన అందరూ ఒక నిర్ణయంపై ఉండాలని వారికి సూచించారు. అలాకాకుండా గొడవలు దిగితే కేసులు కఠినంగా ఉంటాయని ప్రజలను ఇబ్బందులకు గురి చేయొద్దు అంటూ చికెన్ విక్రయ సూచించారు. ప్రస్తుతం డిసెంబర్ 31 కావడం జనంకు ఇబ్బందులు గురిచేయొద్దంటూ వారికి తెలిపారు.

## బాబోయ్ ఎలుగుబంట్లు రోడ్డుపైకి వస్తున్నాయి

**మడకశిర మేజర్ న్యూస్ :** చీకటి పడితే చాలు వెలుగుబట్లు రోడ్డుపై వస్తున్నడంతో అట వాహనదారులు ఇటు గ్రామంలో వాడలెత్తి పోతున్నారు .ముఖ్యంగా అటవీ ప్రాంతంలోనూ కొండ చర్యల్లోనూ వన్యప్రాణులకు ఆహారం నీటి ఎద్దడి తీవ్రంగా ఉండడంతో వన్యప్రాణులు జనావాసులకు సమీపంగా రోడ్లపైకి వస్తున్నాడంతో జనులు పోతున్నారు .ఆదివారం రాత్రి 7:30 ప్రాంతంలో మండల పరిధిలోని నీలకంఠాపురం గ్రామ సమీపంలో రోడ్డు పక్కనే రెండు ఎలుగుబంట్లు హల్చల్ చేశాయి. ఈ మార్గం గుండా రొళ్ళ మండలంకు ద్విచక్ర వాహనంలో వెళుతున్న వాహనదారులకు ఎలుగుబంట్లు తారసపడ్డాయి .కాగా గత వారం ఇదే గ్రామ సరిహద్దును ఉంటున్న గోవిందపురం గ్రామానికి చెందిన మహిళ లక్ష్మీనరసమ్మ మేకలను మేపడానికి వెళ్లి తిరిగి వస్తుండగా మార్గమధ్య ఎలుగుబంటి దాడిలో తీవ్రంగా గాయపడ్డ విధితమే. ఇప్పటికైనా అటవిశాఖ అధికారులు నిద్రమత్తునువీడివన్యప్రాణులు జనావాసల్లోకి,రోడ్లపైకి రాకుండా అటవీ ప్రాంతంలో ఆహార, నీటి వసతి కల్పించి ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాలని ముక్త కంఠంతో అర్థిస్తున్నారు.



## ఏపీ ప్రధానోపాధ్యాయ సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించిన డిఈవో

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** ఏపీ ప్రధానోపాధ్యాయ సంఘం 2024 సంవత్సర డైరీ హ్యాండ్ బుక్, కాలెండర్‌ను జిల్లా విద్యాశాఖాధికారి వి.నాగరాజు ఆదివారం నగరంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిఈవో మాట్లాడుతూ జిల్లాలోని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో పదవ తరగతి పరీక్షలలో ఉత్తమ ఫలితాల సాధనకు అందరూ కృషిచేసి జిల్లాను రాష్ట్రంలోనే మొదటి స్థాయిలో నిలపాలని కోరారు. విద్యా శాఖ ప్రతిష్టకరమైన కార్యక్రమాల అమలులో కూడా జిల్లాను ముందంజలో నిలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపవిద్యా శాఖాధికారులు హెచ్. శ్రీదేవి, ఎం.శ్రీనివాసరావు,ప్రధానోపాధ్యా య సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.జయరామి రెడ్డి, ప్రధాన కార్యదర్శి యు.బాలమురళీ కృష్ణ, జిల్లా సాధారణ పరీక్షా మండలి ఎం. పురుషోత్తం బాబు, కోశాధికారి వి.లింగా నాయక్, గౌరవ అధ్యక్షులు వీఎస్ భాస్కర నారాయణ,హెచ్ఎంలు సి.చంద్ర మౌళి, కెవిభాస్కర్ రెడ్డి సూర్యనారాయణ, విజయ సాయి తదితరులు పాల్గొన్నారు.



### ఆరబి యూత్, కల్చరల్ అసోసియేషన్ ప్రదర్శించిన

# నాటికకు రాష్ట్రస్థాయి అవార్డులు

**అనంతపురము బ్యూరో మేజర్ న్యూస్ :** రాష్ట్ర చలనచిత్ర టివి, నాటక రంగ అభివృద్ధి సంస్థ నంది నాటకోత్సవం -2022 సంవత్సరానికి ఈనెల 23 నుండి 29 వరకు గుంటూరులో 22వ నంది పురాస్కారాలు జరిగాయి. ఇందులో బాలల నాటికల విభాగంలో అనంతపురము ఆరభి యూత్ కల్చరల్ అసోసియేషన్ ప్రదర్శించిన "బాధ్యత" నాటికకు



రాష్ట్రస్థాయిలో ద్వితీయ బహుమతి నంది అవార్డు (రజతం) నగదు రూ.30,000, ప్రశంసం పత్రం లభించింది. ఈ నాటికకు ఉత్తమ నటుడిగా ఎం. శ్రీకుట్టన్ నంది అవార్డు రూ.12,500 నగదు, ప్రశంస పత్రం గెలుచుకున్నారు. ఈ నాటికకు రచయిత, దర్శకత్వం వహించిన ఆముదాల సుబ్రమణ్యంకు ఉత్తమ రచయితగా నంది అవార్డు, నగదు రూ. 15,000 నగదు ప్రశంస పత్రం అందుకున్నారు. సుబ్రమణ్యం రచించి దర్శకత్వం వహించిన "ఇంకెన్నాళ్లు " (యువ/కళాశాల) నాటికలో 'దిశ'పాత్రలో నటించిన కుమారి ఎం.అనూషకు ఉత్తమ నటిగా నంది అవార్డు, నగదు రూ. 12,500 నగదు, ప్రశంస పత్రం గెలుచుకుంది.

### నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి



**గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు నియోజకవర్గం ప్రజలకు, అధికారులకు వైఎస్ఆర్సిపి ప్రజా ప్రతినిధులు మరియు వైఎస్ఆర్సిపి కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా 2024 సంవత్సరం ప్రతి ఒక్కరు సంతోషంగా ఉండాలని ప్రతి ఒక్కరిని నూతన సంవత్సర శుభాకాంక్షలు అంటూ ఎమ్మెల్యే వై వెంకటరామిరెడ్డి తెలియజేస్తూ 2019లో గుంతకల్లు నియోజకవర్గ ప్రజలు నన్ను ఎలా ఆదరించారో మరొకసారి 2024లో నన్ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. అలాగే జగనన్నకు ఈ రాష్ట్ర ప్రజలు ఆయనకు మరొకసారి సీఎం చేసుకోవాలని ప్రతి ఒక్కరిని పేరుపేరునా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

### జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

#### - శాసనమండలి సభ్యులు వై శివరామిరెడ్డి



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా ప్రజలకు, ముఖ్యంగా ఉరవకొండ నియోజకవర్గం ప్రజలందరికీ శాసనమండలి సభ్యులు వై శివరామిరెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ వై శివరామిరెడ్డి మాట్లాడుతూ నూతన సంవత్సరములో ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో, సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా రైతులకు సమృద్ధిగా వర్షాలు పడి ఆశించిన దిగుబడులు పొంది ఆనందంగా ఉండాలని, వారికి ఆర్థికంగా కలిసి రావాలని కోరుతున్నట్లు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో బడుగు బలహీన వర్గాల ప్రజలందరూ అభివృద్ధిలోకి రావాలని కోరుతున్నట్లు చెప్పారు. వైకాపా ప్రభుత్వం అఖండ మెజార్టీతో గెలుపొంది ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి ప్రజలకు సుభిక్ష పరిపాలన అందించి, దేశంలోనే అగ్రగామిక నిలుస్తుందన్న ఆశాభావం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరికి 2024 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# పరిటాల వర్సెస్ గోనుగుంట్ల

మొదటి పేజీ తరువాయి





విషయం తెలుసుకున్న పరిటాల శ్రీరామ్ అభిమానులు టిడిపి నాయకులు అక్కడికి చేరుకొని ఫ్లెక్సీ ఏర్పాటు చేస్తున్న వారితో వాదనకు దిగారు. మీరు బిజెపిలో ఉండి టిడిపి నాయకుల ఫోటోలు ఎలా వేస్తారు అంటూ గోనుగుంట్ల అభిమానులను ప్రశ్నించారు. మేము అభిమానంతో ఫ్లెక్సీలు వేసుకుంటే మీకేమిటి గోనుగుంట్ల అభిమానులు ఎదురు ప్రశ్నించడంతో వివాదం కాస్త ముదిరి కొట్టుకునే స్థాయికి వచ్చారు. మీరు ఏ పార్టీలో ఉండేది నీకే తెలియదు అందులోనూ ఫ్లెక్సీలు సోషల్ మీడియాలో టిడిపి నాయకుల ఫోటోలు ఏర్పాటు చేసుకోవడ మే కాకుండా ఏకంగా మీరే క్యాడర్లు ఎలా వ్రాసుకుంటారంటూ పరిటాల వర్గం వాదించింది. బిజెపిలో ఉన్న మీరు టిడిపిలో చేరాలనుకుంటే చేరండి అప్పుడు మీకు ఇష్టం వచ్చినట్లు ఫ్లెక్సీలు వేసుకోండి అంతేగాని ఇప్పుడు మా నాయకుల ఫోటోలతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయకూడదంటూ అడ్డు తగిలారు. దీంతో వీరి మధ్య వివాదం కాస్త ముదిరి బాహా బాహీ తలపడే స్థాయికి చేరింది. అప్రమత్తమైన పోలీసులు రంగ ప్రవేశం చేసి ఇరు వర్గాలకు సర్ది చెప్పి వెనక్కుపంపించారు. అంతేకాకుండా అక్కడ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను తొలగించి స్టేషనుకు తరలించారు.

#### ముమ్ముందు ఎటు దారితీస్తుందో అనే ఆందోళనలో ప్రజానీకం..

పరిటాల గోనుగుంట్ల వర్గాల మధ్య ఫ్లెక్సీల గొడవ ఈనాటిది కాదు. 2016 నుంచి ఈ రెండు వర్గాల మధ్య వర్గ పోరు తారాస్థాయికి చేరింది. టిడిపి అధికారంలో ఉన్నప్పుడు టెండర్ వర్కులు ఫ్లెక్సీ ల వల్ల ఆ రెండు వర్గాల మధ్య బహిరంగంగా ఒకరిపై ఒకరు దాడులు చేసుకున్నారు. అప్పట్లో రెండు వర్గాల మధ్య కేసులు నమోదు కాగా ఇప్పటికీ ఆ కేసులు కొనసాగుతూనే ఉన్నాయి. టిడిపి అధికారం కోల్పోయిన తర్వాత గోనుగుంట్ల సూర్యనారాయణ బిజెపి లోచేరడం తో ఇరు వర్గాల పార్టీలు వేరుకావడంతో వివాదం తగ్గిపోయిందన్న తరుణంలో మళ్లీ 2024 ఎన్నికల ఆ రెండు వర్గాల మధ్య మళ్లీ వర్గ పోరుకు దారితీస్తోంది. గోనుగుంట్ల సూర్యనారాయణ త్వరలో చంద్రబాబు, నరేంద్ర మోడీ ఆశీస్సులతో ధర్మవరం ఎమ్మెల్యేగా పోటీ చేస్తానంటూ విలేకరుల సమావేశంలో ప్రకటించారు. దీంతో గోనుగుంట్ల సూర్యనారాయణ అభిమానుల్లో ఆనందం వెల్లి విరిసింది. నూతన సంవత్సర శుభాకాంక్షలతో కూడిన ఫ్లెక్సీల ఏర్పాటుకు సిద్ధం చేశారు. ఈ ఫ్లెక్సీలను ముదిగుబ్బలో ఏర్పాటు చేస్తుండగా వివాదం ఇలా మొదలైంది. ముమ్ముందు ఎటు దారి తీస్తోందోనని నియోజకవర్గం ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

### పెన్నహొబిలంలో నిరుపయోగంగా

# బయో టాయిలెట్స్

మొదటి పేజీ తరువాయి

రెండు చోట్ల బయో టాయిలెట్స్ ఏర్పాటు చేశారు. ఆలయ నిధులు రూ.7.80లక్షల దాకా వెచ్చించి గుత్తేదారుకు పనులు అప్పగించగా వారు టాయిలెట్స్ పూర్తి చేశారు. రెండు చోట్ల బయో టాయిలెట్లు ఏర్పాటైన మొదటి నుంచి ఇప్పటిదాకా అధికారులు



వాటిని వినియోగంలోకి తెచ్చిన పాపాన పోలేదు. అవి ఏర్పాటై న తొలి నుంచి వాటికి వేసిన తాళాలు ఇప్పటికీ తెరవలేదంటే లక్షలు ఖర్చు చేసి బయో టాయిలెట్స్ నిర్మించింది ఎవరికి ప్రయోజనం చేకూర్చేందుకు అర్థం కాదని పలువురు తమ సందేహం వ్యక్తం చేస్తున్నారు. రూ లక్షల్లో ఆలయ నిధులు ఖర్చుచేసి నిర్మించిన టాయిలెట్స్ రెండేళ్ల కాలంగా ఉత్సవ విగ్రహాల దర్శనమివ్వడంతో భక్తులు పెదవి విరుస్తున్నారు. గతంలో భక్తులు పుణ్యస్నానాలకు ఉపకరించే కోనేర్లు ప్రస్తుతం శిథిలావస్థకు చేరి చెత్తాచెదారంతో దర్శనమిస్తున్నా ఆలయ అధికారి వాటిని పట్టించుకోకుండా చోద్యం చూస్తున్నారన్న ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. అవసరం ఉన్నచోట నిధులు ఖర్చు చేయకుండా వినియోగంలో లేని, భక్తులకు ఉపయోగం లేని చోట ఆలయ నిధులు పక్కదారి పట్టిస్తున్నారని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దేవుడికాసులు బూడిదలో పోసిన పన్నీరులా దేవదాయ శాఖ అధికారులు వృధా చేస్తున్నారని భక్తాదులు పెదవి విరుస్తున్నారు. ఇప్పటికైనా మహిళా భక్తుల సౌకర్యార్థం వాటిని వినియోగంలోకి తెచ్చి వారి ఇబ్బందులను తొలగించాలని పలువురు కోరుతున్నారు.



### శ్రీ జరుట్ల రామలింగేశ్వర స్వామి సన్నిధిలో ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** దక్షిణ కాశీగా పేరొందిన శ్రీ జరుట్ల రామలింగేశ్వర స్వామిని ఉరవకొండ ఎమ్మెల్యే, ప్రజాపద్దుల కమిటీ చైర్మన్ పయ్యావుల కేశవ్ ఆదివారం దర్శించుకున్నారు. నియోజకవర్గంలోని వజ్రకరూరు మండలం జరుట్ల రాంపురం శ్రీ జరుట్ల రామలింగేశ్వర స్వామి ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే కేశవ్‌ను ఆలయ అర్చకులు సాదర స్వాగతం పలికారు. ఆలయము చుట్టూ ప్రదక్షణలు నిర్వహించి స్వామి సన్నిధికి చేరిన ఎమ్మెల్యే కేశవ్, వారి కుటుంబ సభ్యుల నామ గోత్రాలపై ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు స్వామి ఆశీర్వచనం అందించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అంతకుమునకు వజ్రకరూరు మండలం గడేహొతూర్ గ్రామానికి చెందిన తేదేపా నాయకులు బ్యాళ్ళ ఈశ్వరయ్య కుమార్తె వాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వజ్రకరూర్ మండల పార్టీ కన్వీనర్ నూతేటి వెంకటేశులు, మాజీ సర్పంచ్ చాబాల ఎర్రి స్వామి, డాక్టర్ తమ్మినేని నాగభూషణం, ప్యాపిలి నాగేంద్ర, వలి తదితరులు పాల్గొన్నారు.

# అవినీతికే ముఠామేస్త్రీ?

మొదటి పేజీ తరువాయి

అయితే ఏళ్లు గడుస్తున్నా తహసిల్దార్లు, పై అధికారులు బదిలీ కావాల్సిందే కాని ఆయన స్థానాన్ని కదిలించే వారే లేరనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. లేపాక్షి మండలంలో 12 పంచాయతీల వ్యాప్తంగా వేలాది ఎకరాలు ప్రభుత్వ భూములకు గాను, వందల ఎకరాలు డి.పట్టాలు గాను రైతుల చేతుల్లో సాగు భములుగా కొనసాగుతుంటే రియల్ మాఫియా, దళారి వ్యవస్థ లేఅవుట్ మాఫియా, మామ ఆస్తి అల్లుళ్ల సొంతం కావడంలో రెవెన్యూ రికార్డులు కీలకం కావడంతో ఉద్యోగం తనది కాకపోయినా తెలివి తేటలతో రికార్డులపై సంతకాలను ఉపయోగించి లక్షలాది రూపాయలు సొమ్ము చేసుకుంటున్నాడనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. కాసుల వర్షంలో రెవెన్యూ కాగితాలను కాలరాసిన కార్యాలయచిరుద్యోగిపై పై అధికారులు ఎటువంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే.

#### బదిలీ కాగితమే నా వైపు చూడదు

20 ఏళ్లకు పైగా ఒకే కార్యాలయం లో విధులు నిర్వర్తిస్తున్న పదోన్నతులు,





బదిలీలు, డిప్యూటేషన్లు తననేమి చేయాలేదనే ఉద్దేశ్యంతో ఎత్తుకు పై ఎత్తులు వేస్తు మండల స్థాయి అధికారులను గుప్పెట్లో పెట్టుకుని నా మాట దాటితే ఊరు దాటతావనే ఈ 'ముఠా మేస్త్రీ మాటలకు అధికారులు సైతం చేతులు కట్టుకోవడం గమనార్హం. స్థానికంగా ఏవైనా విమర్శలు వచ్చిన జిల్లా అధికారుల నుండి వివరాలు అడిగినా మండల స్థాయి అధికారులపై ఒత్తిడి చేసి తనకు సానుకూలంగా రిపోర్టులు పంపడంలో చిరు ముఠా మేస్త్రీకి అవార్డులు అందిన ఆశ్చర్య పోవాల్సిఅవసరం లేదు.

#### ఉద్యోగం ఒకటి.. చేసేపని మరొకటి..

ఆ కార్యాలయంలో అతను ఓ చిరుద్యోగి. అయితే పని విషయంలో మాత్రం తహసిల్దార్ కంటే ఉన్నతాధికారి తరహాలో పనులు చక్కబెడతాడు. కొత్తగా పాసుపుస్తకాలు మంజూరు చేయాలన్నా ఇతని అండదండలు లేనిదే పనులు ముందుకు సాగవు. అయితే కాసులు కర్పూర హారతే ఆయనకు జ్యోతిలాగా వెలిగితేనే ఆ కార్యాలయం నుండి అక్షరాల కాగితం అందుతుంది. రెండు సెంట్లు పట్టా స్థాయి 'నుండి వందల ఎకరాల భూములు వరకు పాలు పొంగాలన్నా, పెరుగు కావాలన్నా ఈ ముఠా మేస్త్రీ తోడు లేనిదే గాలికి సైతం కాగితం కదలలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

#### మండలాధికారులకే ఆదేశాలు

రెండు ఏళ్లకు ఒకసారి తహసిల్దార్లు వస్తుంటారు పోతుంటారు. మాట వింటే సేవలు చేస్తారు వినక పోతే చేసిన పనులతో భయభ్రాంతులకు గురిచేస్తాడు. మాకెందుకులే అనుకునే అధికారులకు ఆదేశాలు జారీ చేస్తు తన పనులు చేయిస్తుంటాడు. ఎదురుతిరిగితే తన రాజకీయ బలం, భూ మాఫీయ బలం, తదితర వ్యవస్థలతో అధికారులకు ముప్పులు తిప్పలు పెట్టి తన వైపు తిప్పుకోవడంలో ఆ చిరు మేస్త్రీ మహా మేస్త్రీగా మారుతాడనే విమర్శలు తహసిల్దార్ కార్యాలయంలోనే వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికైన సంబంధిత రెవెన్యూ జిల్లా యంత్రాంగం దృష్టిపెట్టి బదిలీ చేస్తారో లేక మండల ప్రజలను బలి పశువులు చేస్తురో ఆ శాఖ అధికారులే తేల్చు కోవాలని మండల ప్రజలు చర్చించుకోవడం గమనర్హాం.

## అక్రమ మద్యం రవాణాపై ప్రత్యేక నిఘా : డిఎస్‌పి



అగళి మేజర్ న్యూస్: 2024 జరిగే సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ,శ్రీ సత్య సాయి పుట్టపర్తి జిల్లా అగళి మండలం కర్ణాటక సరిహద్దులో ఉండడంతో అక్రమ మద్యం రవాణా, అసాంఘిక కార్యక లాపాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని పెను గొండ డి.ఎస్.పి హుస్సేన్ పీరా పేర్కొన్నారు. ఆదివారం అగళి పోలీస్ స్టేషన్ కు ఆకస్మి కంగా విచ్చేసి స్టేషన్ లోని పలు రికార్డులను తనిఖీ చేశారు. కేసుకు సంబంధించిన సి డి ఫైల్స్ ను, క్రైమ్ కు సంబంధించిన రివ్యూ ను చేసి పోలీసుల పనితీరును,లా అండ్ ఆర్డర్ ఎలా ఉందని ఎస్ఐ లావణ్యతో ఆరా తీశారు. ఎన్నికలు దగ్గర పడుతుండడంతో గ్రామాల్లో గొడవలు, అల్లర్లు జరగకుండా జాగ్రత్తగా ఉండాలని సిబ్బందికి తెలియజేశారు. పేకాట,మట్కా లాంటి కార్యకలా పాలను ఉపేక్షించేది లేదన్నారు. అక్రమ మద్యం,ఇసుక రవాణా జరగకుండా నందరాజ నపల్లి, బొమ్మరసనపల్లి, పూలపల్లి ఆలూడి, పి.బ్యాడిగెర, గ్రామాలలో చెక్ పోస్ట్ వద్ద సిబ్బందికి నిఘా ఉండాలని ఆదేశించామన్నారు. అదేవిధంగా ఎన్నికల సందర్భంగా గ్రామాల వారీగా ప్రజలు ప్రశాంత వాతావరణంలో మెలగాలన్నారు. రౌడీ షీటర్లు అల్లరి మూకాలు గొడవలను సృష్టిస్తే బైండవర్ కేసులను బనాయిస్తామన్నారు. ప్రతి గ్రామానికి ఒక పోలీసును నియమించి గ్రామాలను ప్రశాంతంగా ఉండేందుకు చర్యలు చేపడతామన్నారు. సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా ఉంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి హుస్సేన్ పీరా, సీఐ సురేష్ బాబు, ఎస్ఐ లావణ్య,ఏఎస్ఐ బషీర్, శ్రీరాములు, జమేధర్ సూర్యప్రకాష్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## చట్టాలు, పౌర హక్కుల గురించి గ్రామీణుల్లో అవగాహన



అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లాలో ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పోలీసులు " సివిల్ రైట్స్ డే " ( పౌర హక్కుల దినోత్సవం) ను నిర్వహించారు. ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో సంబంధిత సి.ఐ లు, ఎస్సైల ఆధ్వర్యంలో పోలీసులతో పాటు రెవెన్యూ, సాంఘిక సంక్షేమ శాఖ , గ్రామ సచివాలయ కార్యదర్శిలు సంయుక్తంగా వెళ్లి రాజ్యాంగంలోని చట్టాలు, పౌర హక్కుల గురించి ప్రజలకు అవగాహన చేశారు.

## జీసీటిఏ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఏస్కేయూ వీసీ



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :జీసీటిఏ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆది వారం నగరంలో ఎస్కేయూ వీసీ ప్రొ.చింతా సుధాకర్ ఆవిష్కరించారు. ఈ సం దర్భంగా ఆయన అధ్యాపకు లందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలో విద్యార్థులందరిని మరింత ఉన్నతంగా తీర్చిదిద్దాలని సూచించారు. జీసీటీఏ జిల్లా ప్రధాన కార్యదర్శి డా.కొనంకి శ్రీధర్ జిల్లాలోని ప్రిన్సిపల్స్, అధ్యాపకులు, సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీసీటిఏ రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి రాజశేఖర్, ఆర్ట్స్ కళాశాల యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు యోగేశ్వర్ నాయుడు, అచ్యుత్తానంద, ధర్మవరం కళాశాల అధ్యక్షులు కిరణ్ కుమార్, ఆర్ట్స్ కళాశాల సీనియర్ అద్యాపకులు, విజయ్ కుమార్, బాలాజీ నాయక్, తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

## అనుమతి లేకుండా తరలిస్తున్న గ్రానైట్ లారీసీజ్

మడకశిర మేజర్ న్యూస్ : ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా తవ్వకాలు చేస్తూ ప్రభుత్వానికి ఆదాయానికి గండి కొట్టి సరిహద్దు దాటిస్తున్న గ్రానైట్ లారీని పోలీసు సీజ్ చేశారు .పట్టణ ఎస్ఐ సాకే లోకేష్ అందించే వివరాలు ఈ విధంగా ఉన్నాయి .నియోజకవర్గం పరిధిలోని గుడిబండ ప్రాంతంలో కొండ ప్రాంతంలో ఓ గ్రానైట్ కేంద్రం నుండి కర్ణాటక ప్రాంతం తుముకూరుకు తరలిస్తుండగా మార్గమధ్య కదిరేపల్లి గ్రామం వద్ద వాహనాన్ని ఆపి తనిఖీ చేయడంజరిగిందన్నారు .తనిఖీ సంధర్భంగా ల్యారీ డ్రైవర్ నుండి పొంతన లేని సమాధానం రావడం , రవాణాకు సంబంధించి ఏలాంటి అనుమతి పత్రాలు చూపక పోవడంతో గ్రానైట్ లారీని సీజ్ చేసి స్టేషన్ కు తరలించినట్లు చెప్పారు . కాగా నియోజకవర్గ పరిధిలోని గుడిబండ మండలంలో ఓ గ్రానైట్ కేంద్రం నుండి తరలిస్తున్నట్లు పరిశీలనలో తేలిందని చెప్పారు . అయితే ఏ గ్రానైట్ కేంద్రంనుండితరలిస్తున్నారన్న వివరాలను డ్రైవర్ నుండి తెలుసు కుంటామని ముక్త సరిగా ఎస్ ఐ సాకేష్ లోకేష్ తెలపడం విశేషం.



# నవరత్నాలతో నిలువుదోపిడి..

### - ఎన్నికల ముందే జెండాను పీకేసిన జగన్

### - టిడిపి ఇన్‌చార్జ్ కందికుంట



కదిరి, మేజర్‌న్యూస్ : వైకాపా ప్రభుత్వంనిలువు దోపిడి చేస్తోందని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట వెంకటప్రసాద్ విరుచుకు పడ్డారు. ఆదివారం పట్టణంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత ఎన్నికల ముందు తప్పుడు హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన జగన్, తీరా నిజ స్వరూపంచూ పుతూ అన్ని వర్గాల ప్రజలను నిండా ముంచేశారన్నారు. వైకాపా ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకతను చూసి ఎన్నికల ముందేసైకో జగన్ జెండాను పికేస్తున్నారని తెలిపారు. చివరకు సొంత బాబాయ్ హత్యను ఎన్నికలలో వాడుకొని లబ్ది పొందారన్నారు. హత్య నిందితుల ను కాపాడుకొంటూ వస్తూ వారికి కొమ్ము కాస్తున్నారని విమర్శించారు. సీబీఐ విచారణ చేపట్టాలని డిమాండ్ చేసిన జగన్, అధికారం చేపట్టిన తర్వాత పిటిషన్‌ను ఉప సంహరించుకొన్నారని తెలిపారు. పోలవ రంపై నానా రాద్ధాంతం చేసిన వైకాపాఎందుకు పనులు పూర్తి చేయ లేదో తెలపాలని డిమాండ్ చేశారు. వారంలో సీపీఎస్‌ను రద్దు చేస్తామ ని చెప్పిన జగన్, ఇచ్చిన హామీని విస్మరించారని విమర్శించారు. అంగన్వాడీలు, మున్సిపల్ కార్మికులు, ఉద్యోగులు, సర్వ శిక్షాభియాన్, ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులు రోడ్లపైకి వచ్చి నిరసన వ్యక్తం చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోలేదన్నా రు. ఇచ్చిన హామీలను నెరవేర్చామని గొప్పలు చెప్పుకొనే ప్రభుత్వం హామీలను అమలు చేయడంలో పూర్తి స్థాయిలో వైఫల్యం చెందారన్నారు.అమ్మ ఒడి, విదేశీ విద్యాదీవెన, ఫీజ్ రియింబర్స్‌మెంట్ అరకొరగా ఇస్తూ ఆ పథకాలను నీరుగార్చుతున్నారని విమర్శించారు. తనపై లేనిపోని ఆరోపణలు చేసిన వారు అధికారంలోకి వచ్చి నాలుగున్నర సంవత్సరాలు అవుతున్నా ఎందుకు నిరూపించలేదో తెలపాలన్నారు. టికెట్ తెచ్చుకో వడంలో తన పేరును ప్రస్తావన చేయడం భావ దరిద్ర కిందకు వస్తుం దన్నారు. వైకాపా ప్రభుత్వం అవలంభిస్తున్న తీరు పట్ల మైనార్టీ సోదరులు ఆలోచన చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్, రాజశేఖర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## హౌసింగ్ బోర్డు కాలనీలో అయోధ్య అక్షింతలు ఊరేగింపు



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** నగరంలో హౌసింగ్ బోర్డు కాలనీలో శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయంకు ఆదివారం ఆయోధ్య అక్షింతలు చేరుకోవడంతో కార్యనిర్వహులు అశోక్ రెడ్డి,అంజిబాబు ఆధ్వర్యంలో వైభవంగా ఊరేగింపు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసులు, రాష్ట్ర నాయకులు చిరంజీవి రెడ్డి,ఆలయ కమిటీ చైర్మన్ కేశవ చంద్ర,ప్రతాప్ రెడ్డి హాజరై మాట్లాడుతూ దేశమంతా జనవరి 22వ తేదీ అయోధ్యలో శ్రీరాముని విగ్రహ ప్రతిష్ట సందర్భంగా ప్రజలందరి ఒక పండుగ వాతావరణ మన్నారు. దాదాపు 500 సంవత్సరాలుగా రాముడు పుట్టిన గడ్డలో రామునికి గుడి కట్టించలేక అనేకమంది ఉద్యమాలు చేసి లక్షలాది ంది ప్రాణ త్యాగాలు చేశారన్నారు. రాముడు జన్మించిన ఊరిలో దాదాపు 500 సంవత్సరాల పాటు తనకు గుడి లేక ఎండకి, వానకు తడిచిన పరిస్థితి మనం చూశాం, కానీ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అయ్యాక రామ మందిరం నిర్మాణం హిందువులకు అనుకూలంగా తీర్పు రావడం, వచ్చిన వెంటనే గుడి నిర్మాణ పనులు పూర్తి చేసి 2024 జనవరి 22వ తేదీ విగ్రహ ప్రతిష్టకు చేయడం శుభ పరిమాణమమని, దేవాలయానికి వచ్చిన అక్షితలను ప్రతి ఇంటికి చేరేలా చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్ రెడ్డి, నగర కార్యవాహ నరేంద్ర,విశ్వేశ్వర్ రెడ్డి, రూప, విశ్వనాథ్, రత్నమయ్య, నాగరాజు, ఆశావాది రవికుమార్, సదాశివరెడ్డి, రాజేష్ అయ్యన్న,అనిల్, మేఘనాథ్ దామోదర్,సాగర్ పాల్గొన్నారు.

## 10న అనంత ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో బీసీవై పార్టీ రాయలసీమ సింహగర్జన

### - హాజరుకానున్న పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు రామచంద్ర యాదవ్

### - వేలాది మంది ప్రజలు తరలిరావాలని వాల్‌పోస్టర్ల విడుదలలో నాయకుల పిలుపు



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :భారత చైతన్య యువజన పార్టీ ( బీసీవై పార్టీ )రాయలసీమ సింహగర్జన జనవరి 10న అనంతపురము నగరంలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పాల రమేష్ పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని ఎన్జీవో హోమ్‌లో రాయలసీమ సింహగర్జన పోస్టర్లను ఆయన జిల్లా నాయకులతో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాల రమేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలకు అనేక హామీలు ఇచ్చి గద్దెనెక్కిన జగన్మోహన్ రెడ్డి హామీలు మరిచి పూర్తిగా రాష్ట్రాన్ని అప్పులలో నట్టేట ముంచారని మండిపడ్డారు. చంద్రబాబు నాయుడు కూడా 2014 ఎన్నికల్లో అధికారంలోకి వస్తే ప్రత్యేక హెూదా తీసుకువస్తామని అనేక హామీలు ఇచ్చి ప్రతి ఒక్క హెూదా పైన ఒక్క మాట మాట్లాడుకోకుండా 2019 ఎన్నికల సమీపిస్తుండడంతో ప్రత్యేక హెూదాపై డ్రామాలు ఆడి నటించడం జరిగిందన్నారు. ప్రస్తుత అధికారంలో ఉన్న వైయస్సార్ ప్రభుత్వం విద్యార్థులను యువకులను కార్మికులను ఉద్యోగస్తులను అనేక హామీలు గుప్పించి మోసం చేసిందని మండిపడ్డారు . ఆంధ్రప్రదేశ్ స్వేచ్ఛ మనకోసం ముందడుగు వేసిన రామచంద్ర యాదవ్ ను గెలిపించుకుందాం అని మన రాయలసీమ సింహ గర్జన సభ విజయవంతం చేద్దామని రాయలసీమలో ఉన్న అన్ని నియోజకవర్గాలు అన్ని మండలాల్లో ప్రజలు వేలాదిగా తరలి వచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీసీవై పార్టీ అనంతపురము జిల్లా నాయకులు బీసీ సురేష్ యాదవ్,డోన్ బాలు, జిట్టా రామ్మోహన్ యాదవ్ ,కంది వరుణ్, పత్తికొండ వెంకటేశులు ,అశ్వర్థ ,ప్రతాప్ కుమార్, డీకే రామలింగ, మహిళా సమన్వయ సారథులు సుగుణమ్మ, కవిత జయలక్ష్మి పాల్గొన్నారు.

## ముదిగుబ్బ ఎంపీడీవోగా కవిరాజ్



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : ముదిగుబ్బ మండల ఎంపీడీవో గా కవిరాజ్ పదవి బాధ్యతలు స్వీకరించారు. గత నెలలో ప్రభుత్వం ప్రకటించిన గ్రూప్ వన్ పరీక్షా ఫలితాలలో కవిరాజ్ ఎంపీడీవో గా ఎంపికగా ప్రధమంగా ముదిగుబ్బలో పదవీ బాధ్యతలను ఆయన స్వీకరించారు. ప్రభు త్వం మంజూరు చేసే అభివృద్ధి పథకాలు, ప్రభుత్వ ఆదేశాలను అధికారులు ప్రజా ప్రతినిధుల సహాయ సహకారాలతో సకా లంలో పూర్తి చేయ దానికి కృషి చేస్తానని, ప్రజా సమస్యల పరిష్కరించడానికి అందుబాటులో ఉంటా నని ఈ సందర్భంగా నూతన ఎంపీడీవో కవిరాజ్ తెలిపారు. నూతన ఎంపీడీవో గా దివీ బాధ్యతలు స్వీక రించిన కవిరాజును పలువురు అధికారులు అభినందించారు. మండల వైకాపా కన్వీనర్ సివి నారాయణరెడ్డి, ముదుగుబ్బ సర్పంచ్ లక్ష్మీదేవి చెంద్రా యుడు తదితరులు పూలమాలలు వేసి సత్కరించారు.

# తెలుగుదేశంలోనే కురుబలకు న్యాయం

**- టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ**



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** సత్యసాయి జిల్లా పెనుకొండ పట్టణ కేంద్రంలో కార్యాలయం నందు టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రాష్ట్ర కురుబ కార్పొరేషన్ మాజీ చైర్పర్సన్ సవితమ్మ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో పేరుకు మాత్రమే కార్పొరేషన్ ఏర్పాటు, నిధులు మాత్రం ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని ఎద్దేవా చేశారు. నిన్నటి రోజున కుప్పం నియోజకవర్గ కేంద్రంలో టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు కనకదాసు విగ్రహాన్ని ఆవిష్కరించి అనంతరం సభలో కురుబ కులస్తులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారని తెలియచేశారు. కురుబలను రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా పైకి తీసుకొచ్చి శక్తివంతంగా జాతిగా తయారు చేసే బాధ్యత తెలుగుదేశం పార్టీ తీసుకుంటుందని, అధికారంలోకి వచ్చాక ఖాళీ భూములను అడవుల్లోనూ మేతకు భూములు కేటాయిస్తామని, గొర్రెల పెంపకాన్ని ప్రోత్సహించేందుకు షి ఫామ్ లో ఏర్పాటు చేస్తామని సబ్సిడీ రుణాలు కూడా ఇస్తామని, అదేవిధంగా గొర్రెల కాపర్లు ప్రమాదవ శత్తు చనిపోతే రూ.10లక్షల బీమా అందిస్తామని చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారని, కనకదాసు జయంతిని అధికారికంగా గొప్పగా చేస్తామని, కురుబ కులస్తుల విద్యార్థులకు ప్రత్యేకంగా ట్రైనింగ్ సెంటర్లు కూడా ఏర్పాటు చేసి శిక్షణ ఇచ్చి ఆర్థికంగా ఎదుగుదలకు కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. కావున వచ్చే ఎన్నికల్లో కురుబ కులస్తులు తెలుగుదేశం పార్టీ కి అండగా ఉండాలని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాధవ నాయుడు, మాజీ మండల కన్వీనర్ శ్రీరాములు, అడదాకులపల్లి మాజీ సర్పంచ్ ప్రసాద్, కౌన్సిలర్ గీతా హనుమంతు, ఐటీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి మంజునాథ్, చిన్న పోతన్న, డైరెక్టర్ బుసప్ప, వీర చిన్న, సానిపల్లి వెంకటేష్, బోక్సంపల్లి శ్రీనివాసులు, మద్దిలేటి, రాము, శెట్టిపల్లి మంజు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

### 40ఏళ్ల చరిత్ర కలిగిన పార్టీని
# వంద కోట్లు పెట్టి కొంటానంటావా?

**-ముందు ధర్మవరం ప్రజలకు, కార్యకర్తలకు క్షమాపణ చెప్పి రా**
**-లక్ష ఓట్ల మెజార్టీ అంటే.. టిప్పర్ల రీడింగ్ అనుకుంటున్నావా**
**-గోనుగుంట్ల సూర్యనారాయణ పై పరిటాల శ్రీరామ్ కౌంటర్**



**ధర్మవరం మేజర్ న్యూస్ :** 40ఏళ్ల చరిత్ర కలిగిన పార్టీని... దేశంలోనే ?ఒక సీనియర్ నాయకుడు, మచ్చలేని వ్యక్తి నడుపుతున్న పార్టీని వంద కోట్లు పెట్టి కొంటానంటావా.. నీ అహంకారాన్ని తగ్గించుకో.. ఇదీ ధర్మవరం మాజీ ఎమ్మెల్యే వరదాపురం సూర్యనారాయణకు ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ ఇచ్చిన స్ట్రాంగ్ కౌంటర్. అన్నీ తెగించే ధర్మవరం వచ్చాను.. నీ ఉడుత ఊపులకు భయపడనంటూ వార్నింగ్ ఇచ్చారు. రెండు రోజుల క్రితం పరిటాల కుటుంబం పైన వరదాపురం సూర్యనారాయణ చేసిన వ్యాఖ్యల మీద శ్రీరామ్ తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ధర్మవరంలోని తన స్వగృహంలో మీడియాతో ఆదివారం మాట్లాడుతూ ముందు ధర్మవరంలోకి రావాలన్నా.. టీడీపీ గురించి మాట్లాడాలన్నా సూరి క్షమాపణ చెప్పి రావాలన్నారు. కష్టకాలంలో నమ్ముకున్న జనాన్ని, కార్యకర్తలను నడిరోడ్డులో వదిలేసి వెళ్లిపోయి.. ఇప్పుడు వచ్చి షోలు చేస్తున్నావంటూ ఫైర్ అయ్యారు. నిన్ను నమ్ముకుని ప్రాణాలు ఫణంగా పెట్టి పని చేసిన వారంతా తీవ్ర కష్టాల్లో ఉంటే.. ఆ రోజు అధినేత చంద్రబాబు ఆదేశాలతో నేను ధర్మవరంలో అడుగు పెట్టానన్నారు. ఆ రోజు నేను టీడీపీ అని చెప్పాలంటే భయపడే పరిస్థితి.. జెండా బయటపెట్టాలంటే వణికి పోయే పరిస్థితి ఉండేదన్నారు. దీనికంతటికీ కారణం నువ్వు కాదా అంటూ నిలదీశారు. ఆరోజు నుంచి పార్టీ నుంచి వెళ్లిపోతున్న వారిని ఒప్పించి.. వారిలో ధైర్యం నింపి నిలబెట్టానని.. ఈ రోజు వాడవాడలా పార్టీని జెండా రెపరెపలాడిస్తున్నారన్నారు. ఎక్కడో కోటల్లో ఉన్న ఎమ్మెల్యేను నిత్యం జనం మధ్య తిప్పించే పరిస్థితికి తీసుకొచ్చామన్నారు. మరీ ముఖ్యంగా ఆరోజు నువ్వు వెళ్లిపోయిన విషయం కంటే.. ఎమ్మెల్యేకి నీ స్వార్థం కోసం కప్పం కట్టిన విషయం కార్యకర్తల్ని చాలా బాధించి ందన్నారు. మేము నీకు వ్యతిరేకంగా పనిచేశామని.. అందుకే 2009, 2019లో ఓడిపోయానని చెబుతున్నావ్.. మరి 2014లో ఎలా గెలిచావ్ అని ప్రశ్నించారు. గెలిస్తే నీ క్రెడిట్..లేదంటే ఎదుటి వాళ్ల తప్పా అని ప్రశ్నించారు. అహకారం, అసత్యపు మాటలు మాట్లాడితే ఇక నుంచి ఊరుకోనన్నారు. ధర్మవరంలో లక్ష ఓట్ల మెజార్టీతో గెలుస్తానంటే.. ఇక అవతలి వారికి ఓట్లే రావా.. ఇలాంటి మాటలు విని జనం నవ్వుకుంటున్నారని శ్రీరామ్ కామెంట్ చేశారు. ఇక నేను చెప్పేది ఇదే చివరిసారని.. కొత్త సంవత్సరం నుంచైనా నువ్వు, నీ పక్కనున్న వారు నోరు అదుపులో పెట్టుకొని ఉంటారని ఆశిస్తున్నానని శ్రీరామ్ వ్యాఖ్యానించారు. నీతో పాటు నీ అనుచరులకు కూడా ఈ నూతన సంవత్సరంలో మంచి జరగాలని ఆకాంక్షిస్తున్నట్టు చెప్పారు. నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### పుట్టపర్తి ప్రధాన
# రహదారిలో చోరీ..

**-రూ. లక్ష 80వేల నగదు గల్లంతు**
**- వరుస చోరీలతో ఆందోళనకు గురవుతున్న పుట్టపర్తి ప్రజలు**



**చోరీ జరిగిన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న పోలీసులు**

**పుట్టపర్తి మేజర్ న్యూస్:** శ్రీ సత్య సాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తి లోని ప్రధాన రహదారిలోని ఓ దుకాణంలో దుండగులు చొరబడి 1.80 లక్షల రూపాయల నగదును ఎత్తుకెళ్లారు. పట్టణంలోని గణేష్ గేట్ సమీపన గల సాయి సూర్య హెూటల్ దిగువన కల సాయి ఫారెక్స్ దుకాణం నందు ఆదివారం అర్ధరాత్రి చోరీ జరిగినట్టు బాధితుడు సాయిబాబు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దొంగలు అర్ధరాత్రి వేళ షట్టర్ తాళాలు తొలగించి దుకాణంలో కల నగదును ఎత్తుకు వెళ్లారని ఫిర్యాదు చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పుట్టపర్తి అర్బన్ సీఐ కొండారెడ్డి ఆధ్వర్యంలో క్లూస్ టీం చోరీ జరిగిన ప్రాంతాన్ని పరిశీలించింది. దుకాణంలో అనుమానిత వేలి ముద్రలను సేకరించారు. ప్రధాన రహదారిలో చోరీ జరగడం పట్టణంలో కలకలం రేపింది. గత రెండు నెలల వ్యవధిలో పెద్ద ఎత్తున దొంగతనాలు జరుగుతున్నప్పటికీ వాటిని నివారించడంలో పోలీసులు విఫలం అయ్యారన్న విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.దుండగులు రాత్రి వేళల్లో మహిళల నుంచి, వృద్ధుల నుంచి బంగారు గొలుసులు లాక్కెళ్ళడం గత రెండు నెలల వ్యవధిలో పలుచోట్ల జరిగాయి. దుకాణాలలో వరస చోరీలు జరుగుతున్న చోరీలకు పాల్పడుతున్న వారిని గుర్తించడంలో పోలీసులు నిర్లక్ష్యం వహించడం పై పట్టణవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దుండగులు ద్విచక్ర వాహనాలలో వస్తు మహిళల, వృద్దుల నుంచి బంగారు గొలుసులు లాక్కెల్లుతున్నప్పటికీ సీసీటీవీ ఫుటేజీల ద్వారా వారిని గుర్తించకపోవడం గమనార్హం. పుట్టపర్తి పట్టణంలో రాత్రి వేళల్లో మహిళలు బయటకు రావడానికి కూడా జంకుతున్నారు.

## 'వికసిత్ భారత్ సంకల్ప యాత్ర' ప్రారంభం



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మండలంలో వికసిత్ భారత్ యాత్ర ఆదివారం గడ్డం తండా మరియు పుదుగుండ్లపల్లి గ్రామంలో ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అధికారులు భారతీయ జనతా పార్టీ నాయకులు పాల్గొని భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాల గురించి వివిధ లబ్ధిదారులకు వివరణ ఇవ్వడం జరిగింది. లబ్ధిదారులకు నేరుగా నిధులు అందిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ధన్యవాదాలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోరంట్ల మండల అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ మేదర శ్రీనివాసులు, మహిళా మోర్చా అధ్యక్షులు రామాంజినమ్మ, మండల మరియు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## పాతిన బండలు తొలగించి దారి కల్పించండి



**రొద్దం, మేజర్ న్యూస్ :** పాతిన బండలు తొలగించి మా ఇంటికి వెళ్లే దారి కల్పించి మాకు న్యాయం చేయాలని బోయ సరస్వతమ్మ,అధికారులను కోరారు. రొద్దం మండలం పెద్దకోడి పల్లి గ్రామంలో సరస్వతమ్మ, అక్కమ్మ, నాగ రంగమ్మ, వీరి ఇళ్లకు వెళ్లే దారిని అదే గ్రామానికి చెందిన దేవర లింగప్ప కుటుంబ సభ్యులు ఆక్రమించుకొని బండలు పాతారని రెవెన్యూ అధికారులు జిల్లా స్థాయి అధికారులు ఆ స్థలాన్ని పరిశీలించి మాకు దారి కల్పించి న్యాయం చేయాలని మహిళలు వేడుకున్నారు.

### ఆర్థిక సాయం అందించిన
# ఉమ్మడి గురుప్రసాద్ సేవాట్రస్ట్

**-మరోసారి మానవత్వం చాటుకున్న ఉమ్మడి గురు ప్రసాద్ రెడ్డి**



**తాడిపత్రి మేజర్ న్యూస్ :** తాడిపత్రి పట్టణం లోని పోరాట కాలనీలో నివసించే షేక్ షఫీ(బొంబాయి షఫీ) ఎలక్ట్రిక్ వర్క్ పనిచేస్తూ గత మూడు నెలల క్రితం అనారోగ్యంతో రెండు కిడ్నీలు ఫెయిల్యూర్ అవ్వడం వలన చికిత్స పొందుతూ మరణించడం జరిగింది.ఆయన కుటుంబ సభ్యులు సహాయం కోసం ఉమ్మడి గురు ప్రసాద్ సేవా ట్రస్టు ను సంప్రదించగా సేవా ట్రస్ట్ చైర్మన్ ఉమ్మడి గురు ప్రసాద్ రెడ్డి వెంటనే స్పందించి 5000 రూపాయలు ఆదివారంఆర్థిక సహాయం అందించడం జరిగింది.షేక్ షఫీ బార్య షేక్ జులేకా మాట్లాడుతూ అడిగిన వెంటనే సహాయం అందించిన ఉమ్మడి గురు ప్రసాద్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు.ఉమ్మడి గురు ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ న్యూ ఇయర్ వేడుకలు ఎంతో ఖర్చు చేసి జరుపుకుంటూ ఉంటాము .మనం వేడుకలు చేసుకోవడంతోపాటు కష్టాల్లో ఉన్నవారికి మనకు తోచినంత సహాయం చేస్తే వారి కుటుంబం కూడా సంతోషంగా ఉంటారు మనకు ఒక కుటుంబానికి తోడ్పాటు అందించామన్న తృప్తి ఉంటుంది. చాలామంది అనారోగ్యంతో వైద్యానికి డబ్బులు లేక ఇబ్బందులు పడుతూ ఉంటారు అటువంటి వారికి ప్రతి ఒక్కరూ ఎంతో కొంత సహాయం అందిస్తే ఒక కుటుంబాన్ని నిలబెట్టిన వాళ్ళము అవుతాము అని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ బొట్ల ప్రసాద్,శివారెడ్డి,జెసీబి రాజా,బీసీ అన్న,హుస్సేన్ భాష,మాబు వలి,రంగ మొదలైన వారు పాల్గొన్నారు.

### అనంతపురం ప్రజలకు
# నూతన సంవత్సర శుభాకాంక్షలు

**-మాజీ శాసనసభ్యులు బి.గురునాథ్ రెడ్డి**



**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** అనంతపురం నియోజకవర్గ ప్రజలకు మాజీ శాసనసభ్యులు బి.గుర్నాథ్ రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కొత్త ఏడాదిలో ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని, ఆ వెలుగులు ఏడాదంతా ఉండాలని కోరుకున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలోని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా మరింత అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు.

## కదిరి డివిజన్ ప్రైవేట్ పాఠశాలల క్యాలెండర్ ఆవిష్కరణ



కదిరి, మేజర్ న్యూస్ : కదిరి డివిజన్ ప్రైవేట్ పాఠశాలల సంఘం తరపున 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆదివారం రూపొం దించారు. ఏడిపిఎస్ ఏ నూతన సంవత్సర క్యాలెండర్‌ను పట్టణంలోని ఎమ్మార్సీ కార్యాల యం ఆవరణలో ఎంఈఓ చెన్న కృష్ణ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ప్రైవేటు పాఠశాలల సంఘం ఆధ్వర్యంలో రూపొం దించిన క్యాలెండర్ చాలా బాగుందని ఎంఈఓ తెలిపారు. ఈ కార్య క్రమంలో బ్లూ మూన్ స్కూల్స్ చైర్మన్ శివ శంకర్, వాల్మీకి స్కూల్ డైరెక్టర్ అనిల్ కుమార్ రెడ్డి, సాయి తేజ స్కూల్ కరస్పాండెంట్ కృష్ణమూర్తి, సాధన స్కూల్ ప్రిన్సిపాల్ సాదిక్, శాంతినికేతన్ స్కూల్ అధినేత సలీం భాష, షిర్డి సాయి హై స్కూల్ అధినేత సురేష్ కుమార్, సంధ్య స్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, సాయి బ్రహ్మ స్కూల్ బ్రహ్మ చారి, సాయి సంధ్య శ్రీనివాసులు, చలపతి స్కూల్ చలపతి, విద్యా నికేతన్ స్కూల్ కుమార్, వివేకానంద స్కూల్ అమర్నాథ్, లిటిల్ స్కాలర్ స్కూల్ చిన్నారావు, ఆమడగూరు మండలం చౌడేశ్వరి స్కూల్ శ్రీనివాసులు శ్రీ రామకృష్ణ స్కూల్ తుమ్మలప్ప ఉన్నారు.

## మండలంలో జగనన్న ఆరోగ్య సురక్ష -2 క్యాంపులు

అమడగూరు, మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిరుపే దల ఆరోగ్యం కోసం ప్రతి గ్రామ సచి వాలయంలోనూ జగన న్న ఆరోగ్య సురక్ష క్యాంపులను మొదటి దశలో నిరుపేదలకు ఉచితంగా వైద్యం తోపా టు మందులు పంపిణీ చేయడం జరి గింది. మొదట విడతలో హాజరైన, కానీ నిరుపేదల ఆరోగ్యం కోసం మండల వ్యాప్తంగా అన్ని గ్రామ సచివాలయాలలో ను రేపటి నుంచి ( మంగ ళవారం) జగనన్న ఆరోగ్య సురక్ష -2 కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో మునెప్ప ఓ ప్రకటనలు తెలిపారు. మండల వ్యాప్తంగా జగన్ ఆరోగ్య సురక్ష -2 షెడ్యూల్ ఈ నెల 2వ తేది నా చీకరేవులపల్లి,9నజెకే పల్లి,23న గుండు వారి పల్లి,30న కస్సముద్రం, ఫిబ్రవరి 6న మహమ్మదాబాద్ ,13న చినగానిపల్లి, 20న పూలకుంట్లపల్లి,27న తుమ్మల గ్రామ పంచాయతీలోని ఆయా గ్రామ సచివాలయాలలో జగనన్న ఆరోగ్య సురక్ష హెల్త్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో తెలిపారు. హెల్త్ క్యాంపులను ప్రజలు సద్వినియోగం చేసుకో వాలని ఆయన సూ చించారు.

## నేడు కందికుంట జన్మదిన వేడుకలు

తనకల్లు, మేజర్ న్యూస్ : కదిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కందికుంట వెంకటప్రసాద్ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండల కేంద్రంలోని షిరిడి సాయిబాబా ఆలయంలో కేక్ కట్ చేయడంతో పాటు తెలుగు యువత నాయకులు ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో అన్నదాని కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమానికి టిడిపి ఇన్చార్జ్ కందికుంట హాజరుకానున్నట్లు తెలిపారు. మండలం లోని టిడిపి నాయ కులు, కార్యకర్తలు, సర్పంచులు, ఎంపీటీ సీలు, జన సేననా యకులు హాజరు కావాలని మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి తెలిపారు.

## డీఎల్ ఆంజనేయులుకు ఘన సన్మానం




కదిరిటౌన్, మేజర్‌న్యూస్ : భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోమగుట్ట విష్ణువ ర్ధన్ రెడ్డి సమక్షంలో ఆదివారం బీఎస్ఎన్ఎల్ టెలి కమ్యూనికేషన్ అడ్వైజర్ నియ తులైన డీఎల్ ఆంజినేయులుకు ఘనం గా సన్మానించారు. పార్టీలో తాను చేసిన సేవలు గుర్తింపుగా పార్టీ ఇచ్చిన ఈ బాధ్యతను అప్పగించిందని పేర్కొన్నారు. తనను సన్మానించడం తనకెంతో సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలోబీజేపీ నాయకులు తలుపుల గంగాధర్, సుదర్శన్, వెంక టేష్ , పీటీ ఆంజినేయులు, హసనాపురం చంటి, మహిళా నాయకురాలు కృష్ణవేణమ్మ, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## పేకాటరాయుళ్ల అరెస్ట్ : రూ. 33.220 స్వాధీనం

అనంతపురం మేజర్ న్యూస్ : గుంతకల్లు నియోజకవర్గం గజరంపల్లి గ్రామ సమీపంలో తెలుగుదేశం పార్టీకి చెందిన పదిమంది కార్యకర్తలు ఆదివారం అరెస్టు చేశారు అనంతరం సర్కిల్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ మండలంలో గాని పట్టణం గాని ఎవరైనా అసాంఘిక కార్యవర్గ జట్టాలకు ఎవరు అతీతులు కాదని గతంలోనే చెప్పాము ఇప్పుడు కూడా సిఐ ఆధ్వర్యంలో మెరుపు దాడులు నిర్వహిస్తుండగా ఆ దాడుల్లో రూ.33,2 20. 9 సెల్ ఫోన్లు రెండు బైకులు స్వాధీనం చేసుకున్నారు. ఎవరైనా చట్టానికి వ్యతిరేకంగా పాల్పడితే ఎంతటివారినే ఉపేక్షించేది లేదని సీఐ రాజశేఖర్ రెడ్డి తెలియజేశారు



## స్థానికేతరులు వద్దు.. ప్రస్తుత శాసనసభ్యులు తిప్పేస్వామియే ముద్దు



మడకశిర మేజర్ న్యూస్ : ప్రస్తుత శాసన సభపోరులో ఏటువంటి పరిస్థితుల్లోను పార్టీఅధిష్టానంస్థానికేతురులకు ఇవ్వకుండా ప్రస్తుత శాసన సభ్యులు తిప్పే స్వామికే అవకాశం కల్పించే దిశలోనే ఆలోచించాలని వైకాపా పార్టీ శ్రేణులు అధిష్టానంకు హితవు కోరారు .గత నాలుగు రోజులుగా మడకశిర ఇన్చార్జిగా స్థానికేతరులు వస్తారని జోరుగా ప్రచారం సాగుతున్న నేపథ్యంలో ఆదివారం స్థానిక పట్టణంలోని ఆర్ అండ్ బి వసతి గృహంలో వైఎస్ఆర్సిపి ప్రజా ప్రతినిధులు, అత్యవసర మీడియా సమావేశాన్ని నిర్వహిం చారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు సుధీర్ఘరాజకీయ అనుభవం , నియోజక వర్గంలో మంచి పట్టున్న నేత తిప్పేస్వామి ని పక్కన పెట్టి కొత్త వారికి అవకాశం ఇస్తే గెలిచే ప్రాంతంలో చేజేతుల వైకాపా ఓటమిని చవి చూడాల్సి వస్తోందని పేర్కొన్నారు. స్థానికేతరుల వల్ల పార్టీకి తీరని నష్టం కలుగుతుందని దీనిని హై కమాండ్ ఎంత తొందరగా గమనిస్తే పార్టీకి అంత మంచి జరుగుతుందనితెలిపారు.మడకశిర ఎమ్మెల్యే టికెట్ ను ప్రస్తుత ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వా మికి కాకుండా ఇతరులు ఎవరికి ఇచ్చిన పార్టీ ఓడిపోతుందని హెచ్చరించారు.

కొత్తగా వచ్చే ఎవరైనా సరే నియోజకవర్గం మొత్తం తిరగాలంటే కనీసం ఒక సంవత్సరమైనా సమయం పడుతుందని, ఇలాంటి తరుణంలో కేవలం రెండు మాసాలు ఉన్న సమయంలో ఇతరులకు ఇన్చార్జిగా ఇస్తే కనీసం సర్పంచు లు ఎంపీటీసీల పేర్లు తెలుసుకోవడానికి కూడా సరిపడదని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సింగల్ విండో అధ్యక్షులు రామిరెడ్డి, ఎంపీపీ కవిత సత్యనారాయణరెడ్డి,మున్సిపల్ చైర్ పర్సన్ తనయుడు జయరాజ్, స్టేట్ కార్పొరేషన్ డైరెక్టర్లు నాగరాజు గౌడ్,అనిత వేణు, కౌన్సిలర్ నాగేంద్ర, వైస్ చైర్మన్ లు కరణ్యా రాజశేఖర్ గారూ రామచంద్రారెడ్డి, వెంకట లక్ష్మమ్మ,కౌన్సిలర్లు మేఘన రమేష్, అన్సర్ ఖాన్,విక్రం,బలరాం,సిద్దప్ప,కోఆప్షన్ మెంబర్ ఫక్రుద్దిన్,సర్పంచులు ఆర్మీ మూర్తి, రంగనాథ్, నాగభూషణ్ రెడ్డి,చిన్నప రెడ్డీ, అంజిలి, మంజునాథ్, హరీష్, దొడ్డయ్యా, నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గోన్నారు.

## వడ్డెర్లకు ఎమ్మెల్యే లేదా ఎంపీ సీటు ఇవ్వాలి

**కదిరి టౌన్, మేజర్‌న్యూస్ :** రానున్న ఎన్నికలలో వైసీపీ అధిష్టానం హిందూపురం పార్లమెంట్ లేది కదిరి అసెంబ్లీ సీటును వడ్డెర్లకు ఇవ్వాలని బీసీసంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బత్తల వెంకట రమణ డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణ సమీపంలోని కుమ్మర వాండ్లపల్లిలో వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బత్తల హరిప్రసాద్ నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో సుమారు 40 లక్షల పైగా వడ్డెర్లు ఉన్నారని, వారికి వడ్డెర్లకు సముచితస్థానం కల్పించాలని డిమాండ్ చేశారు. వడ్డెర్లు అత్యధికంగాఉన్న కదిరి నియోజకవర్గం లేదా, హిందూపురం పార్లమెంట్‌ను బీసీలకు కేటాయించాలని పార్టీ అధిష్టానాన్ని డిమాండ్ చేశారు. పార్టీ కోసం కృషి చేస్తున్న బత్తల కుటుంబానికి ఎమ్మెల్యే, ఎంపీ టికెట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు రమణ, సంపంగి గోవర్ధన్, అల్లుగుండు నారాయణస్వామి, జయరాజు, బలపాల చంద్ర తదితరులు పాల్గొన్నారు.

### మడకశిర అభివృద్ధిలో తన వంతు సహకారాన్ని

## అందించిన ఆంజనేయులు

### - సిడబ్ల్యుసిసభ్యులు రఘువీరారెడ్డి

మడకశిర మేజర్ న్యూస్ : మడకశిర నియోజకవర్గం అభివృద్ధిలో చింతపండు ఆంజనేయులు సహకారం ఎంతగా నో ఉందని సి డబ్ల్యూసి సభ్యుడు రఘువీరారెడ్డి మనో భావాన్ని వ్యక్తం చేసారు.ఆదివారం చింతపండు ఆంజనేయులు ప్రథమ వర్ధంతిని వారీ తనయుడు మోహన్ అధ్యక్షతన నిర్వహించా రు. ఈ సందర్భంగా అన్ని పార్టీల నేతలు పాల్గొని ఆంజనేయు లు చేసిన సేవల్ని కొనియాడారు. మాజీమంత్రి రఘువీరారెడ్డి మాట్లాడుతూ ఒకే కులానికి 60 సంవత్సరాలు పాటు ఏకగ్రీ వంగా వాల్మీకి సంఘం అధ్యక్షుడిగా ఉండడం ఏ రాష్ట్రంలో కానీ చూడలేదని అయితే ఆంజనేయులు 60 సంవత్సరాల పాటు వాల్మీకి సంఘానికి అధ్యక్షుడిగా ఉండడం వారి నిజా యితీకి ప్రతిరూపంగా నిలుస్తుంది అన్నారు. తిరిగి వారి తనయుడు మోహన్ వాల్మీకి సంఘం అధ్యక్షుడిగా నియమిం చడం పట్ల వాల్మీకి సోదరులు అందరినీ కూడా ఆయన అభినందించారు. డిగ్రీ కళాశాల నిర్మాణానికి అవసరమైన భూమిని కూడా దానం చేసిన దాతృత్వమైన వ్యక్తి. మడకశిర ప్రాంతంలో మార్కెట్ యార్డ్ నిర్మాణానికి ఎంతో కృషిచేసిన ఆంజనేయులు తొలి మార్కెట్ యార్డ్ అధ్యక్షుడిగా ఎన్నిక కావడం కూడా విశేషం అన్నారు. అనంతరం వాల్మీకి జన్మదిన సందర్భంగా రక్తదానం చేసిన వారికి మూమెంట్లను కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసీ గోవర్ధన్ రెడ్డి, గుంతకల్లు ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యేలు నాగరాజు రెడ్డి ,సుధాకర్ ,మాజీ ఏడీసీసీ ఉపాధ్యక్షుడు ఆనంద రంగారెడ్డి, కన్వీనర్ పుట్టకామప్ప, స్థానిక వాల్మీకి సంఘం నేతలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .



## జనసేన నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : జనసేన పార్టీ కొత్తచెరువు మండల కన్వీనర్ పూల శివప్రసాద్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను ముఖ్య అతిథులుగా విచ్చేసిన మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, జనసేన పుట్టపర్తి నియోజకవర్గ సమన్వయకర్త, జిల్లా ప్రధాన కార్యదర్శి పత్తి చంద్రశేఖర్ లు ఆవిష్కరించారు. ఈ నూతన సంవత్సరంలో ప్రజలందరికీ మంచి జరగాలని.. జనసేన, తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి తీరుతామని పేర్కొన్నారు. ప్రజలందరూ జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్, టిడిపి అధ్యక్షులు చంద్రబాబు నాయుడు ను ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జనసేన నాయకులు నరేంద్ర భూపతి, పుట్టపర్తి మండల కన్వీనర్ పెద్దన్న, వెంకటేష్ నాయక్, గంగాద్రి, మారుతి, టిడిపి మండల కన్వీనర్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

## బండరాయి పడి వ్యక్తికి తీవ్ర గాయం

రొళ్ల, మేజర్ న్యూస్: రొళ్ల మండలంలోని రొళ్ల వద్రహట్టి గ్రామానికి చెందిన హనుమంతరా యప్ప రత్నగిరి గ్రామంలో ఇంటి కాంపౌండ్ కు బండ రాయి నిలుపు తుండగా జారి పడిన బండ రాయి తలపై పడటంతో తీవ్ర రక్త స్రావంతో గాయమైనట్లు కుటుంబి ులు తెలి పారు. తీవ్రంగా గాయ మైన హను మంతరాయప్పకు రొళ్ల ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్స చేయిం చి అనంతరం 108 లో మడకశిర ప్రభుత్వసుపత్రికి తీసుకెళ్లారు.



# దిగజారుడు రాజకీయాలు మానుకోండి

- ధర్మవరం అభివృద్ధి ప్రదాత గోనుగుంట్ల సూర్యనారాయణ..
- పార్టీ కార్యకర్తలను గాలికొదిలేసిన నీచ చరిత్ర మీది..
- ప్రజల పక్షాన అనునిత్యం పోరాడుతున్న ఘనత సూరన్నది..
- ధర్మవరం నియోజకవర్గానికి నీరు తీసుకొస్తే అడ్డుపడ్డది మీరు కాదా?
- నీతిమాలిన రాజకీయాలు చేస్తే చూస్తూ ఊరుకోం
- 60- 40 పేరుతో దోచుకున్న ఘనత మీది




**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** నీతిమాలిన రాజకీయాలు మానుకోండి ధర్మవరం నియోజకవర్గ గోనుగుంట్ల సూర్యనారాయణ అభిమానులు ఆదివారం రాత్రి మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ధర్మవరం నియోజకవర్గంలో ఆదివారం జరిగిన అంశానికి సంబంధించి వారు మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడిన తీరును తీవ్ర స్థాయిలో తప్పుపట్టారు. ధర్మవరం నియోజకవర్గ అభివృద్ధికి అనునిత్యం కృషి చేస్తున్న ప్రధాత ధర్మవరం నియోజకవర్గ పరిధిలో నీటి కోసం భగీరథ ప్రయత్నం చేసి సొంత పార్టీ వాళ్లతోనే యుద్ధం చేసి ధర్మవరం చెరువుకు హంద్రినీవా నీటిని తీసుకొచ్చిన ఘనత ఆయనది. ఈ విషయాలను మరిచి చౌకబారు రాజకీయాలు చేస్తామంటే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. రాప్తాడు నియోజకవర్గంలో ఓడిన తర్వాత ధర్మవరంకి పారిపోయి వచ్చిన చరిత్ర నీది, చరిత్ర తెలుసుకొని మాట్లాడాల్సిన అవసరం నీకుంది, ఇష్టానుసారంగా మాట్లాడితే చూస్తూ ఊరుకోమని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. నియోజకవర్గానికి నీటిని సాధించేందుకు సొంత పార్టీ వాళ్ళతో సైతం కొట్లాడి సాధించుకోవాల్సిన పరిస్థితి నీ వల్లనే కాదా అనేది తెలుసుకో అంటూ హెచ్చరించారు. ధర్మవరం నియోజకవర్గానికి రావాల్సిన హంద్రీనీవా నీటిని రానివ్వకుండా ఇసుక బస్తాలు రాళ్లతో అడ్డువేసిన నీచపు చరిత్ర మీది. నియోజకవర్గాన్ని గాలికి వదిలేసి ధర్మవరంలో ప్రతి అభివృద్ధి పనికి అడ్డుపడిన మీరు నేడు ధర్మవరం గురించి మాట్లాడితే దయ్యాలు వేదాలు వర్ణించినట్లుగా ఉంది. పార్టీ కష్టకాలంలో ఉండగా పార్టీని గాలికి వదిలేసి పారిపోయారు. మీరు చేసిన అభివృద్ధి వల్లనే 2019 ఎన్నికల్లో 25 వేల పైచిలుకు మెజారిటీతో ఓడిపోయారు. అభివృద్ధి చేసుంటే మీకు ఈ పరిస్థితి వచ్చేదా అని ప్రశ్నించారు. రాప్తాడు నియోజకవర్గంలో రోడ్లను వేయకుండా కమిషన్లకు కక్కుర్తి పడి నియోజకవర్గాన్ని గాలికి వదిలేసి కార్యకర్తలను విస్మరించి మీ సొంత వ్యవహారాలను చూసుకుంటుంటే కనీసం కార్యకర్తల బాగోగులు చూడలేని దౌర్భాగ్య స్థితి మీదని తెలుసుకో పరిటాల శ్రీరామ్ అంటూ ధ్వజమెత్తారు. కేవలం నేడు ఏదో రాద్ధాంతం చేసి ధర్మవరంలో లేని వర్గాలను విభేదాలను సృష్టించాలని చూస్తున్నారని ఇలాంటి వ్యవహారాలు ఇక సాగవంటూ తెలిపారు. ధర్మవరం నియోజకవర్గానికి మంజూరైన అనేక ప్రాజెక్టులను అడ్డుకొని మీ నీచ చరిత్రను గుర్తు చేసుకోవాలని తెలిపారు. నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే భూకబ్జాలకు పాల్పడుతున్న అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న ఏరోజైనా మీరు వాటి గురించి మాట్లాడిన దాఖలాలు ఉన్నాయా? 60 40 పంచుకొని నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధిని సాధించలేక కేవలం ఇప్పుడు రాజకీయం చేస్తామంటే ఇక్కడి ప్రజలు మిమ్మల్ని నమ్ముతారా మీ విజ్ఞతకే వదిలేస్తున్నాం. ఎలాంటి ఆధారాలు లేకుండా రూ.మూడు కోట్ల అవినీతికి పాల్పడ్డారని చెబుతున్న పరిటాల శ్రీరామ్ వాటి గురించి మీ దగ్గర ఏమీ ఆధారాలు ఉన్నాయి మీరు చేసిన అవినీతికి సంబంధించి మొత్తం చిట్టా మా దగ్గర ఉంది మీరు తెలియజేయమంటే పూర్తి ఆధారాలతో వాటిని బహిర్గతం చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని సవాలు విసిరారు. నియోజకవర్గ పరిధిలో అభివృద్ధిని అడ్డుకొని నేడు నిస్సిగ్గుగా ధర్మవరంలో నీతి మాలిన రాజకీయం చేయాలని చూస్తున్నారంటూ మండిపడ్డారు. ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉండి ప్రజా సంక్షేమానికి పాటుపడి కార్యకర్తలకు భరోసాని కల్పించిన ఘనత గోనుగుంట్ల సూర్యనారాయణ ది మీరు ఏనాడు కూడా ప్రజలకు మంచి చేయడం గానీ వారి సంక్షేమానికి బాటలు వేయడం కానీ కార్యకర్తలను ఆదుకున్న దాఖలాలు లేవు.. మీ చరిత్ర తెలుసుకోండి అని ధ్వజమెత్తారు. మీ నాన్న తోటి సమకాలికుడైన గోనుగుంట్ల సూర్యనారాయణను కనీస మర్యాద లేకుండా నీవు అంటూ మాట్లాడుతున్న తీరు చూస్తుంటే రాజకీయాలలో మీకు ఉన్న విజ్ఞత ఏంటో అర్థం అవుతుందని మండిపడ్డారు. రాజకీయాలలో ఉన్న తాము గౌరవంగా మర్యాదగా వ్యవహరించాల్సిన అవసరం ఎంతో ఉంది వాటిని పట్టించుకోకుండా ఇష్టానుసారంగా మాట్లాడే మీ ఆలోచన ధోరణి మార్చుకోండి అని తెలియజేశారు. ధర్మవరం పరిధిలో కార్యకర్తలను ఎల్లప్పుడూ ఆదుకున్న దాఖలాలు ఒక సూరన్నకే దక్కుతుంది. మీలాంటి స్వార్థ రాజకీయాలను ప్రస్తుతం ఉన్న ప్రజలు ఎప్పటికీ నమ్మరని గుర్తుంచుకోవాలి అని వారు తెలియజేశారు.

జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.

ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
నార్పల, కూడేరు, యల్లనూరు,
విడపనకల్లు, పుట్లూరు

# యాడికిలో వేడెక్కుతున్న రాజకీయం..!

- పోటాపోటీగా ఫంక్షన్లకు హాజరవుతున్న నాయకులు..
- ఓటు బ్యాంకు కోసం మన నాయకులు పరుగులు..

**యాడికి, మేజర్ న్యూస్ :** వారి ఇంట్లో ఫంక్షన్ ఉందా మనల్ని పిలవదేది, అక్కడ మనకు ఓటు బ్యాంకు లేదా అంటూ నాయకులు పరుగులు మొదలుపెట్టారు. ఎక్కడ ఫంక్షన్ జరిగితే చాలు పరుగులు తీయడం మొదలు యాడికి లో వేడెక్కుతున్న రాజకీయం పుట్టింటికల నుంచి శ్రీమంతవరకు ఏ నాయకుడు ఫంక్షన్ వదిలిపెట్టడం లేదు. ఎక్కడ ఫంక్షన్ హాజరు కాకపోతే ఓటు బ్యాంకుకు చిల్లు పడుతాదని చిల్లు పడుతాదని నాయకులు పోటీ పోటీగా ఫంక్షలకు హాజరవ్వడం మీరంతా చల్లగా ఉండాలి ఈ సమస్య వచ్చినా మేము ఉంటామంటూ వైయస్సార్ టిడిపి బిజెపి సిపి పార్టీ నాయకులు వారికి హామీలు ఇస్తూ ఓటు బ్యాంకు పొందాలని ఆలోచనలో ఉన్నారు. ఈ నాయకుల ప్రచారం ప్రజలకు ఓరాలుగా మారాయి అంతేకాక గత నెల రోజుల క్రితం మండల కేంద్రంలోని కొండ కింద కాలనీలో టిడిపి తాడపత్రి ఇంచార్జ్ జెసి అస్మిత రెడ్డి కాలనీవాసులు త్రాగునీటి సమస్య ఉందని గతంలో ఇక్కడ బోరు ఉందని వాటిలో నీరు రావడంలేదని అడిగిన వెంటనే మరుసటి రోజే త్రాగునీటిని బోరు మరమ్మతులు చేయించారు అక్కడ ప్రజలు జేసీ ఎస్మిత్ రెడ్డి బోర్ వేయించాడు. అతనికి మా ఓట్లు అన్నారు ఇది ఇలా ఉండగా అదే మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో త్రాగునీటి సమస్య ఏర్పడడంతో కాలనీవాసులు వైయస్సార్ మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు దృష్టికి తీసుకెళ్లారు. అడిగిన వెంటనే త్రాగునీటి బోర్డు ఏర్పాటు చేసి త్రాగునీటి సమస్యను తీర్చారు ఎలా ప్రజలు మనల్ని పొందుకుంటూ నాయకులు వెళ్తుండడంతో ఏ నాయకుడికి ఎవరికి ఓటు వేస్తారో అర్థం కాని స్థితిలో ప్రజలు వారి సమస్యలు తీర్చిన నాయకులు తలలు పట్టుకుంటున్నారు ఏ వార్డులో ఎన్ని ఓట్లు వస్తాయి మాకు తెలియలేదు. అంటూ నాయకులు చెప్పడం విడ్డూరంగా ఉంది ప్రస్తుతం అధికారంలో ఉన్న నాయకులు మేమైతే ప్రజలకు మంచి పరిపాలన అందిస్తున్నామని మా వద్దకు వచ్చిన వారికి అన్ని సమస్యలు తీరుస్తున్నామని చెప్తున్నారు అయితే ప్రతిపక్షం నాయకులు మాత్రం వారి అనుకున్నట్లు వారి సమస్యలు తీర్చకపోవడం అలాంటప్పుడు మండల కేంద్రంలోని కొండమీద కాలనీలో ఎందుకు నీటి సమస్య తీర్చలేకపోయారని టిడిపి నాయకులు ఆరోపణలు చేశారు. జెసి పాయింట్ అస్మిత్ రెడ్డి బోరు వేయించి ఆ కాలనీకి త్రాగునీటి సమస్య తీర్చడం స్థానిక నాయకుల నిర్లక్ష్యానికి అద్దం పడుతుందని చెప్పవచ్చు ఇది కాదని వైఎస్ఆర్సిపిలో గెలుపొందిన వారు ఈరోజు టిడిపి నాయకులతో చేయి కలిపి బోరు వేసే విషయంలో వారికి సహకరించడం ఎంత మటుకు ఇది సమంజసం అంటూ ప్రజల గుసగుసలాడుతున్నారు. ప్రస్తుతం రాజకీయం చూస్తే వైఎస్ఆర్సిపిలో వ్యతిరేక ద్వారానే వస్తుందని ప్రజలు విమర్శిస్తున్నారు. అయితే జగన్మోహన్ రెడ్డి ప్రజలకు అందిస్తున్న పథకాలు ప్రతిపక్షంపై పని చేస్తాయా అంటూ మరో విమర్శలు లేకపోలేదు. మొత్తం పైన జనం వివిధ పార్టీ నాయకులు ఫంక్షన్లకు పార్టీలకు కిలోన వెంటనే పరుగున రావడం అంతేకాక నాయకులతో పాటు మందిర్భలానికి భోజనాలు ఏర్పాటు చేయడంలో వారు ఇబ్బందులకు గురి కావడం ఆహ్వానించేది ఒకరైతే రావడం మరో 30మంది రావడం అక్కడ భోజన వయసు ప్రజలు ఇబ్బందులు తప్పడం లేదు నాయకులు పిలిచాము వద్దంటే ఎలా అంటూ వారు మౌనంగా అంటున్నారు. ఏది ఏమైనా ఓటు బ్యాంకు కోసం శ్రీమంతం కాట్నుంచి పెళ్లి పేరంటం పెద్దమనిషి చావు వరకు కావడం నుంచి ఫంక్షన్లకు హాజరు కావడంతో ఓటు బ్యాంకు కోసం నాయకుల పరుగులని చెప్పవచ్చు ఏదేమైనా యాడికి లో రాజకీయ వేడెక్కిందని చెప్పవచ్చు.



## సూర్య' నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**కదిరి, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఆదివారం శాసనసభ్యులు డాక్టర్ పివి సిద్ధా రెడ్డి 2024 నూతన సంవత్సర నేటి దిన పత్రిక ' సూర్య' క్యాలెండర్ ను ఆవిష్కరణ చేశారు. మొదటగా ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్ధారెడ్డికి కదిరి ఆర్సి ఇంచార్జ్ ఫారుక్ బోకే అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్ధారెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సూర్య దినపత్రిక యాజమాన్యం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ముద్రించి ప్రజలకు అందించడం అభినందనీయమని కొనియాడారు. క్యాలెండర్ ఆవిష్కరణలో కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు నాసు నరసింహులు, కోక్కంటి శ్రీనివాసులు నాయుడు, మాజీ సర్పంచ్ రవికుమార్ రెడ్డి, రవీంద్రారెడ్డి, మల్లి కార్జున రెడ్డి, పాత్రికేయులు రొద్దం విజయ్ రెడ్డి, శివశంకర్, గంగులప్ప, మాధవ, బాలరాజు పాల్గొన్నారు.

## వివాహానికి హాజరైన ఫయాజ్ బాష

తాడిపత్రి మేజర్ న్యూస్: తాడపత్రి పట్టణంలోని సత్యసాయి ఫంక్షన్ హాల్ నందు ఆదివారం జరిగిన వివాహ వేడుకలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర మైనార్టీ నాయకులు, ఫయాజ్ భాష ట్రస్ట్ చైర్మన్ హీరాపురం ఫయాజ్ భాష హాజరయ్యారు. అనంతరం వధూవరులను ఆశీర్వదించారు.



## అట్టహాసంగా ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవం



మడకశిర మేజర్ న్యూస్ : స్టూడేంటు ఫెడరేషన్ ఆఫ్ ఇండియా విద్యార్థి సంఘం అట్టహాసంగా పట్టణంలోని జూనియర్ కళాశాల ఆవరణంలో విద్యార్థులతో కూడి సంఘం ఆవిర్భావ దినోత్సవం జరుపుకొంది .ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని ఆదివారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలో ఆసంఘం జిల్లా అధ్యక్షుడు ఈరేష్ తొలుత సంఘంప్రథాకాన్ని ఆవిష్కరించారు. తదనంతరం ఆయన మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ కేరళ రాష్ట్రంలో పురుడు పోసుకొని కాలక్రమేణ దేశ వ్యాప్తంగా విస్తరించిందని పేర్కొన్నారు. అప్పటి నుండి గడిచిన 54 సంవత్సరాలుగా సంఘం విద్యార్థులు సమస్యలు పరిష్కారం కోసం ఎన్నో ఉద్యమాలు నడిపి పరిష్కారం కు దోహద కారిగా నిలిచిందన్నారు. కావున రాష్ట్రవ్యాప్తంగా ఎన్ని విద్యార్థి సంఘాలు ఉన్నప్పటికీ విద్యార్థులు కు ఎల్లప్పుడూ అండగా ఉండే సంఘాలలో ఎస్ ఎఫ్ ఐ మొదటిది స్థానంలో వుంటున్న అండగా నిలవాలనిపిలుపునిచ్చారు .భవిష్యత్ లో జిల్లా వ్యాప్తంగా ఎక్కడ విద్యార్థుల కు సమస్యలు ఉన్న పరిష్కారం అయ్యే వరకు పోరాటం చేస్తామని ధీమా వ్యక్తం చేశారు .ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (ఆపస్) అనంతపురం,సత్యసాయి జిల్లాల స్టిక్కర్ క్యాలెండర్‌ను శ్రీ సాయి అపోలో సూపర్ స్పెషాలిటీ దంత వైద్యశాల వ్యవస్థాపకులు డాక్టర్ జి.సుబ్బారెడ్డి ఆదివారం నగరంలో ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ శ్రీసాయి అపోలో సూపర్ స్పెషాలిటీ దంత వైద్యశాలలో ఎంప్లాయ్ హెల్త్ స్కీమ్ సౌకర్యం కలదని,జిల్లాలో అధునాతన దంత వైద్యశాల అని, అన్ని రకాల దంత సమస్యలకు చక్కని పరిష్కారం చూపబడునని ఉపాధ్యాయులు, ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు దంత సమస్యలకు ఆస్పత్రిలో సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆపస్ రాష్ట్ర గౌరవ సలహాదారు టి. వెంకటేశ్వరప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి బి.రాజేంద్రప్రసాద్, సత్యసాయి జిల్లా గౌరవాధ్యక్షులు భాస్కరయ్య అనంతపురం జిల్లా అధ్యక్షురాలు జె.కళ్యాణి ప్రధాన కార్యదర్శి ఇ .ఎర్రిస్వామి ఉపాధ్యక్షులు హర్షవర్ధన్, శ్రీ సత్య సాయి జిల్లా ఉపాధ్యక్షు లు.రమేష్ ,ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, వరదరాజులు, సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించి పరిష్కరించాలని వీహెచ్‌పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఓ.పెద్దన్న డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ సర్వ శిక్ష అభియాన్‌లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు ప్రభుత్వం పని బారం పెంచిందని, ఆ పని భారానికి తగ్గట్టుగా వేతనాలు పెంచకపోవడంతో వారు మనోవేదనకి గురవుతున్నారన్నారు. కష్టానికి తగ్గ ఫలితం లేకపోవడంతో వారు గత రోజుల నుండి సమ్మెలు, దీక్షలు, నిరసన కార్యక్రమాలు పెద్ద ఎత్తున కొనసాగిస్తున్నారని ప్రభుత్వం మొండి వైఖరి సమస్యలను పరిష్కరించాలన్నారు.

## నేడు బత్తల హరిప్రసాద్ ఆధ్వర్యంలో ఆత్మీయ కలయిక

కదిరి, మేజర్ న్యూస్ : పట్టణ సమీపంలోని కుమ్మరమండ్లపల్లి గ్రామంలో నూతన సంవత్సర కలలో భాగంగా సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు వైయస్సార్సీపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ బత్తల హరి ప్రసాద్ అధ్యక్షతన వారి స్వగృహంలో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్ర మానికి అంత ఆహ్వా నితులేనని ఆయన కోరారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగులకు జనసేన పార్టీ నేతల మద్దతు



పుట్టపర్తి మేజర్ న్యూస్: తమ డిమాండ్ల సాధన కోసం పది రోజులగా నిరసన కార్యక్రమం చేపట్టిన సమగ్ర శిక్ష ఉద్యోగులకు జనసేన పార్టీ నాయకులు మద్దతు ప్రకటించారు. శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తి ఆర్డిఓ కార్యాలయం వద్ద సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్న నిరసన కార్యక్రమానికి జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త పత్తి చంద్రశేఖర్ మద్దతు ప్రకటించి శిబిరంలో బైఠాయించారు. సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఎన్నికల తర్వాత ఏర్పడే ఉమ్మడి ప్రభుత్వం ద్వారా సమగ్ర శిక్ష ఉద్యోగులకు న్యాయం జరిగేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల కన్వీనర్ పెద్దన్న, ఒడిసి కన్వీనర్ మేకల ఈశ్వర్, పుట్టపర్తి పట్టణ కన్వీనర్ మారుతి తదితరులు పాల్గొన్నారు.

## నేడు జెడ్పీటిసి జన్మదిన వేడుకలు

రొళ్ల, మేజర్ న్యూస్ : స్థానిక జిల్లా ప్రాదేశిక నియోజకవర్గం సభ్యుడు మన ప్రియతమ నాయకుడు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బి.అనంతరాజు జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా జరుపుకుంటున్నట్లు వైకాపా మండల కన్వీనర్ నరసింహారెడ్డి తెలిపారు.ఐదు మండలాలకు సంబంధించిన వైకాపా కార్యకర్తలు,ఁంచిటి వక్కలిగా కుల బాంధవులు పెద్ద ఎత్తున హాజరై వేడుకలను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.ముందుగా హెట్టేబెట్ట పంచాయతీ కేంద్రంలో ఉదయం 10 గంటలకు కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారు తర్వాత బైక్ ర్యాలీతో రొళ్ల పట్టణానికి చేరుకోవడం జరుగుతుంది మండలంలోని సర్పంచులు వైఎస్ సర్పంచులు ఎంపీటీసీలు మాజీ ఎంపీటీసీలు గృహ సారథులు సచివాలయ కన్వీనర్లు వార్డు సభ్యులు నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# ప్రభుత్వ మోసంపై నల్లదుస్తులు ధరించి సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** చర్చల పేరుతో రాష్ట్ర ప్రభుత్వం మోసం చేసిందని జిల్లా సమగ్ర శిక్ష ఉద్యోగులు ఆదివారం అనంతపురము కలెక్టరేట్ వద్ద 12 వ రోజు నల్ల దుస్తులు ధరించి సమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జెఏసి జిల్లా చైర్మన్ విజయ్ మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా సమగ్ర శిక్ష ఉద్యోగులు ఉద్యోగ భద్రత లేకుండా చాలి చాలని వేతనాలు పనిచేస్తున్నారన్నారు. ఎన్నికల ముందు తాము అధికారంలోకి వస్తే సమగ్ర శిక్ష ఉద్యోగులందరిరి రెగ్యులరైజ్ చేస్తామని హామీ ఇచ్చి నాలుగున్నర ఏళ్లు గడిచినా పెడచెవిన పెట్టిందన్నారు. మరలా ఇప్పుడు ఎన్నికలు వస్తున్నాయన్నారు. సమగ్ర శిక్షలో జిల్లాలో దాదాపు 2800 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారని, ఇప్పటికైనా రెగ్యులరైజ్ చేసి హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. సమ్మెకు యూటీఎఫ్ నాయకులు గోవిందా రాజులు,నాగేంద్ర, బొమ్మన హాల్ యూ టి ఎఫ్ నాయకులు ఎపిటీఫ్ నాయకులు,ఏస్టియూ నాయకులు మద్దతు తెలియ చేశారు. 12 వ రోజున జిల్లావ్యాప్తంగా కేజీబీవీ ఉద్యోగులు, ఎంఅర్‌సి సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో డేటా ఎంట్రీ ఆపరేటర్లు రాజారెడ్డి, సిఆర్పి నాయకులు మూర్తి, రామాంజనేయులు,మహేష్,ఎం ఐ ఎస్ నాయకులు మంజు, మండ లెవెల్ అకౌంటెంట్ రామ్మోహన్, సైట్ ఇంజనీర్ల వెంకటేష్ , మెసెంజర్ కోదండ రామ్, ,కేజీబీవీ ఉద్యోగులు నాగ జోతి ,రాజేశ్వరి, సుమలత శారద నాగరత్న తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ దంపతుల్లా వర్ధిల్లండి : బండి క్రిష్టప్ప



రాయదుర్గం టౌన్ న్యూస్ : మాంగల్యం తంతునామేన అంటూ వేద పండితుల మంత్రోచ్ఛారణతో మూడుముళ్ల బంధంతో ఒక్కటైనా మీ దాంపత్య జీవితం అందరికీ ఆదర్శం కావాలని రాయదుర్గం నియోజకవర్గ వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన ఆదివారం ఆ సేవా సమితి ప్రధాన సలహాదారులు తలారి రాజప్ప, మిత్రులతో కలిసి రాయదుర్గం పట్టణంలోని సీతారామాంజనేయ కళ్యాణ మండపంలో నిర్వహించిన పరశు రెడ్డి వారి ఆహ్వానం మేరకు హాజరై నూతన వధూవరులు సవిత, ఈశ్వర్రెడ్డలను దీవించారు. రాబోవు తరాల వారికి ఆదర్శ దంపతులుగా నిలువాలని నూతన దంపతులకు ఆశీర్వదించారు. ఆయన వెంట మిత్రుడు విశ్రాంతి ఉద్యోగి గొల్ల గోపాల్ ఉన్నారు.

## వివాహానికి హాజరైన దండు శ్రీనివాసులు



శింగనమల మేజర్ న్యూస్ :మండల పరిధిలోని పెరవలి గ్రామం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు గోరంట్ల మారుతి నాయుడు కుమార్తె ఉమాదేవి అనిల్ వివాహానికి సింగనమల నియోజకవర్గం ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి,తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు ఆదివారం హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు.టిడిపి సీనియర్ నాయకులు దాసరి గంగాధర్, మాజీ ఎంపీటీసీ కుల్లాయప్ప, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి బండి పరశురాం, బీసీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి బండి పరశురాం, బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు బెస్త నారాయణస్వామి రంగస్వామి, శ్రీకాంత్, సోము పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి రోల్ బాల్ స్కేటింగ్‌లో తాడిపత్రి క్రీడాకారులు విజయం

తాడిపత్రి మేజర్ న్యూస్: రాష్ట్రస్థాయి రోల్ బాల్ స్కేటింగ్ లో తాడిపత్రి క్రీడాకారులు విజయం సాధించారు. తిరుపతిలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్జిఎఫ్ఐ), ఆధ్వర్యంలో ఈనెల 29,30 తేదీలలో జరిగిన,రోల్ బాల్ స్కేటింగ్, స్టేట్ లెవెల్ ఛాంపియన్షిప్, పోటీలలో బాలుర అండర్ -14 విభాగంలో రన్నర్ ఆఫ్ గా తాడిపత్రి క్రీడాకారులు నిలిచారు, తాడపత్రిలో సంజీవ నగర్ లో జూనియర్ కాలేజ్ గ్రౌండ్‌లో ఉన్న, టాలెంట్ స్కేటింగ్ అకాడమీలో, శిక్షణ తీసుకున్న వీరంతా రెండవ స్థానం సాధించగా మెరిట్ సర్టిఫికెట్ కూడా సాధించారు, కోచ్ మధు తెలిపారు.



## బాధిత కుటుంబానికి అండగా ఉంటాం : ఎమ్మెల్యే

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : మండల మాజీ కోఆ ప్షన్ మెంబర్, వైకాపా సీనియర్ నాయకులు కుల్లాయప్ప సోదరుడు వైకాపా కార్యకర్త హుస్సేన్ పీరా (50) ఆదివారం తెల్లవారు జామున గుండెపోటుతో మృతిచెందగా బాధ్యత కుటుంబాన్ని ఆదివారం ధర్మవరం శాసనసభ్యులు కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి పరామర్శిం చారు. బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అనారోగ్యంతో మృతి చెందిన హుస్సేన్ పీరా భార్యా గతంలో కరోనా వ్యాధి భారీన పడి మృతి చెందిందని వారికి ముగ్గురు కుమార్తెలు కాగా పెద్దమ్మాయి డిగ్రీ పూర్తి చేసిందని, రెండవ అమ్మాయి డిగ్రీ, మూడవ అమ్మాయి ఏడవ తరగతి చదువుతున్నారని, తల్లిదండ్రులను కోల్పోయి అనాథలుగా మారిన ఆడబిడ్డలను ఆదుకోవాలంటూ బాధితులు శాసన సభ్యులు దృష్టికి తెచ్చారు. అనాధలైన ముగ్గురు ఆడపిల్లలకు ప్రభుత్వం నుండి అందే అన్ని సౌకర్యాలు అందిస్తామని ఈ సందర్భంగా శాసనసభ్యులు బాధిత కుటుంబానికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పి టిసి తిరుమల సేవే నాయక్, సచివా లయాల కార్యదర్శి భాస్కర, శ్రీనాథ్, కుళ్లా యప్ప తదితరులు పాల్గొన్నారు.

# గ్రూపు-2 ఉచిత మోడల్ టెస్టుకు విశేష స్పందన

### - వంద మందికి వాల్మీకి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో స్టడీ మెటిరియల్ పంపిణీ



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా వాల్మీకి ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నగరంలోని పొట్టిశ్రీరాములు పాఠశాలలో నిర్వహించిన గ్రూప్ 2 మోడల్ టెస్ట్‌కు విశేష స్పందన లభించింది. జిల్లా అధ్యక్షులు ఆర్‌సి అక్కులప్ప అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో దాదాపు 150 మంది నిరుద్యోగ యువత, విద్యార్థులు మోడల్ టెస్ట్‌కు హాజరు కాగా ఇందులో మంచి మార్కులు సాధించిన వంద మందికి ఉచితంగా గ్రూపు -2 స్టడీ మెటిరియల్స్‌ను అందచేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ గ్రూప్ 2లో వాల్మీకి విద్యార్థులు మంచి ప్రతిభను ప్రదర్శించి ఉన్నత స్థానానికి ఎదగాలని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రూపు -2 స్టడీ మెటీరియల్ పంపిణీకి ఆర్థిక సహకారం అందించిన అమరావతి హాస్పిటల్ ఎండి అంకె. ముత్యాలన్న, వాల్మీకి సీనియర్ ఉద్యోగులు రిటైర్డ్ సీఈఓ ఈశ్వరయ్య, ఎల్ఐసి డెవలప్మెంట్ ఆఫీసర్ నాగభూషణం, తిమ్మయ్య, జడ్పీ చైర్మన్ భర్త నరసింహమూర్తి, వాల్మీకి సంక్షేమ సంఘం కార్యదర్శి చైతన్య కుమార్ , కోశాధికారి పవన్ కుమార్ , సహాధ్యక్షులు శ్రీనివాసులు,సంజీవ భాగ్యరాజ్, ఈశ్వరయ్య, ఓబులేసు,కుమారస్వామి, శంకర్ నారాయణ నారాయణస్వామి, రామాంజనేయులు, చిదంబరయ్య, పాల్గొన్నారు.